

శ్రీనివాసమంగాపురంలోని
శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలకు
అంకురార్పణ


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మహ్మద్ షఫీ అహ్మద్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



సోమవారం 28 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 132 పేజీలు 10 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## అభివృద్ధి వికేంద్రీకరణ దిశగా అడుగులు

### ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**అమరావతి-సూర్య వాస్తవం**

అభివృద్ధి వికేంద్రీకరణ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. యువతకు రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఆరు పాలసీలను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని వెల్లడించారు. లోకేష్ అమెరికా పర్యటనలో భాగంగా శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డి ఆధ్వర్యాన పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో పెద్ద యెత్తున పెట్టుబడుల కోసం సిఎం చంద్రబాబు ఎదురుచూస్తున్నారని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కియా ఒక ఉదాహరణ అని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం నెలకొందన్నారు. దేశంలోనే అతిపెద్ద తీరప్రాంతం రాష్ట్రానికి ఉందని, త్వరలో నాలుగు పోర్టులు రాబోతున్నాయని చెప్పారు. కర్నూలు జిల్లాను డ్రోన్ వ్యాలీగా తీర్చిదిద్దాలని సిఎం సంకల్పించారని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తయారుచేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే దేశంలో తయారయ్యే సెల్‌ఫోన్లలో 25 శాతం రాష్ట్రంలోనే తయారవుతున్నాయని, దేశవ్యాప్తంగా 50 శాతం ఎసిలు కూడా రాష్ట్రంలోనే తయారవుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా

- మిగతా 2లో..



## ఆన్‌లైన్ స్కామ్‌లపై అవగాహన అవసరం

### - మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

ఆన్‌లైన్ స్కామ్‌లపై ప్రజలకు అవగాహన అవసరమని ప్రధాని నరేంద్ర మోడీ అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన 'మన్ కీ బాత్' 115వ ఎపిసోడ్‌లో ప్రసంగించారు. దీపావళి పండగకు ముందుగానే శుభాకాంక్షలు తెలియజేశారు. డిజిటల్ మోసాలపై ఆందోళన వద్దని ప్రజలకు సూచించారు. ఇలాంటి సందర్భం ఎదురైతే కాసేపు ఆగి, ఆలోచించి ఆ తరువాత చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు దర్యాప్తు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పనిచేస్తున్నాయన్నారు. డిజిటల్ మోసాలకు సంబంధించిన వీడియోను ప్లే చేసిన ఆయన, ఏ దర్యాప్తు సంస్థలు ఫోన్లు, వీడియో కాల్స్ ద్వారా మిమ్మల్ని సంప్రదించవన్నారు. నేరగాళ్ల నుంచి కాల్స్ వస్తే 1930 నెంబర్ లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ సాయంతో ఫిర్యాదు చేయాలన్నారు. యానిమేషన్, గేమింగ్ పరిశ్రమలపై ప్రశంసల జల్లు కురిపించారు. ఆత్మనిర్భర్ భారత్ ప్రతి రంగంలోనూ అద్భుతాలు సృష్టిస్తోందని అన్నారు. 'స్వయం సమృద్ధి అనేది కేవలం విధానం మాత్రమే కాదు. అది మన

- మిగతా 2లో..

## మరో 50 విమానాలకు బెదిరింపులు

### -14 రోజుల్లో 350 ఘటనలు



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

విమాన బెదిరింపులను కేంద్రప్రభుత్రం తీవ్రంగా పరిగణిస్తున్నప్పటికీ అవి కొనసాగుతూనే ఉన్నాయి. ఆదివారం మరో 50 విమానాలకు బెదిరింపులు వచ్చాయి. గత 14 రోజుల్లో మొత్తంగా 350కిపైగా విమానాలు ఈ తరహా బెదిరింపులు ఎదుర్కొన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. తమ సంస్థకు చెందిన 15 విమానాలకు ఆదివారం బెదిరింపులు వచ్చాయని, పూర్తిస్థాయి తనిఖీల అనంతరం సర్వీసులు కొనసాగాయని ఆకాశ ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఇండిగోకు చెందిన 18 విమానాలకు, 17 విస్తారా విమానాలకుఇటువంటి మెసేజ్‌లు వచ్చాయి. కొన్ని రోజులుగా భారత్‌కు చెందిన విమానాలకుబూటకపు బాంబు బెదిరింపులు పెరగడంతో సామాజిక మాధ్యమ వేదికలకు కేంద్ర ఐటి మంత్రిత్వశాఖ ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసింది. వీటి వెనుక ఉన్న వ్యక్తులపై కఠినచర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మరోసారి స్పష్టం చేశారు. బాంబు బెదిరింపు హెచ్చరికలు చేస్తున్న వ్యక్తులు విమానాల్లో ప్రయాణించకుండా చేసేందుకు నో ఫ్లయిర్ జాబితాలో చేర్చేందుకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ చట్టంలో మార్పులు చేయబోతున్నట్టు సమాచారం.

## జగన్‌కు చంద్రబాబు పిచ్చి వీడలేదు

### - ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల

**అమరావతి-సూర్య వాస్తవం**



మాజీ సిఎం జగన్‌కు ఇంకా చంద్రబాబు పిచ్చి వీడలేదని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఇప్పటికీ అద్దంలో చూసుకున్నా ఆయనకు చంద్రబాబే కనిపిస్తున్నట్లుందని పేర్కొన్నారు. వైసిపి నాయకులు విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై 'ఎక్స్' వేదికగా ఆమె ఆదివారం స్పందించారు. వైఎస్‌ఆర్ మరణానికి చంద్రబాబు కారణమైతే మీరు ఐదేళ్లు అధికారంలో ఉండి గాడిదలు కాశారా? అంటూ ప్రశ్నించారు. దర్యాప్తు చేసి నిజానిజాలు ఎందుకు బయటపెట్టలేదన్నారు. దోషులను ఎందుకు శిక్షించలేదన్నారు. చంద్రబాబుతో నాకు ఎటువంటి వ్యక్తిగత సంబంధాలు లేవని, ప్రతిపక్ష నేతగా బాబును నా బిడ్డ పెళ్లికి పిలిస్తే నా చీర గురించి కూడా విపరీత అర్థాలు తీసిన మీలాంటి వాళ్లకు సభ్యతా సంస్కారం ఉందని ఎలా అనుకోవాలన్నారు. చంద్రబాబు కళ్లల్లో ఆనందం చూడటానికో, ఆయనను మెప్పించడానికో పని చేయాల్సిన అవసరం తనకు ఎప్పటికీ రాదని మాటిస్తున్నానని తెలిపారు. విజయసాయిరెడ్డి చదివిన స్క్రిప్ట్ అంతా జగన్ ది కాదని, ఆస్తుల గురించి నలుగురు చిన్న బిడ్డలకు సమాన వాటా ఉంటుందన్న వైఎస్ఆర్ మ్యాండేట్ అబద్ధమని ఆయన బిడ్డలపై ప్రమాణం చేయగలరా? అని ప్రశ్నించారు. ఆయన జగన్ మోచేతి నీళ్లు తాగిన వ్యక్తేనని, రాజకీయంగా, ఆర్థికంగా జగన్ వల్ల బలపడిన వ్యక్తేనన్నారు. పొన్నవోలు, జగన్ కలిసి వైఎస్ఆర్ మరణం తరువాత ఛార్జిషీట్‌లో ఆయన పేరు చేర్చారని, అందుకే పొన్నవోలుకు అడ్వకేట్ జనరల్ పదవి దక్కిందన్నారు. ఇప్పుడు మళ్లీ తన స్వప్రయోజనాల కోసం తల్లిని కోర్టుకు ఈడ్చిన విషపు నాగు జగన్ అని విమర్శించారు.

## ఐఏఎస్‌లకు పోస్టింగులు

### - ఏపీ టూరిజం ఎండీగా ఆమ్రపాలి



**అమరావతి-సూర్య వాస్తవం**

తెలంగాణ నుంచి ఇటీవల రిలీవ్ అయి ఏపీ కేడర్‌కు వచ్చిన ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం పోస్టింగులిచ్చింది. ఈ మేరకు సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఆమ్రపాలి నియమితులయ్యారు. ఎపి టూరిజం అథారిటీ సిఇఒగానూ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వైద్యారోగ్యశాఖ కమిషనరుగా వాకాటి కరుణ, సాధారణ పరిపాలనాశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీమోహన్, కార్మికశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీప్రసాద్‌ను నియమించారు. మరో ఐఏఎస్ రొనాల్డ్ రోస్‌కు ఇంకా పోస్టింగు ఇవ్వలేదు.


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## ప్రజలకు మరింత చేరువగా విమాన సేవలు

- ❖ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- ❖ విశాఖ-విజయవాడ మధ్య ఎయిరిండియా, ఇండిగో సర్వీసులు ప్రారంభం

**విశాఖపట్నం-సూర్య వాస్తవం:** విశాఖ-విజయవాడ మధ్య రెండు కొత్త విమాన సర్వీసుల ప్రారంభంతో ప్రజలకు విమాన సేవలు మరింత చేరువ కానున్నాయని, వ్యాపార, టూరిజం అభివృద్ధికి ఈ సర్వీసులు తోడ్పడతాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం విశాఖపట్నం-విజయవాడ మధ్య రెండు కొత్త విమాన సర్వీసులను ఎంపి కేశినేని శివనాథ్‌తో కలిసి రన్ వేపై ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అందులో ఒకటి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసు కాగా, మరొకటి ఇండిగో సర్వీసు. తొలుత



ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు రామ్మోహన్ నాయుడు, శివనాథ్ బోర్డింగ్ పాస్‌లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ భోగాపురంలో అంతర్జాతీయ స్థాయి ఎయిర్ సర్వీసెస్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. 500 ఎకరాల్లో ఏవియేషన్ సర్వీసులు, సౌకర్యాల కోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు కృషి జరుగుతోందన్నారు. విశాఖ నుంచి ఎయిర్ కనెక్టివిటీ విస్తరణకు కృషి చేస్తున్నామని తెలిపారు భోగాపురం విమానాశ్రయం బ్రైట్ స్పాట్‌గా మారుతుందని పేర్కొన్నారు. వారణాసి, అయోధ్యలకు విమాన సర్వీసులు నడపాలనే ప్రతిపాదన ఉందన్నారు. విశాఖ నుంచి వీలైనన్ని కొత్త సర్వీసులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. విజయవాడ-విశాఖ మధ్య రెండు నూతన సర్వీసులు అందుబాటులోకి రావడంతో టికెట్ ధరలు తగ్గుతాయన్నారు. ఎంపి శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి, రాష్ట్ర ఆర్థిక రాజధాని వైజాగ్ మధ్య అనుసంధానం మరింత పెరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది ప్రజా రవాణా, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి

- మిగతా 2లో..

## ఆన్‌లైన్ స్కామ్‌లపై
# అవగాహన అవసరం

(మొదటిపేజీ తరువాయి)
అభిరుచి. కొన్నేళ్ల క్రితం ఇండియాలో ఏదైనా క్లిష్టమైన సాంకేతికత అభివృద్ధి చెందుతుందని చెబితే ఎవరూ నమ్మేవారు కాదు. అపహాస్యం చేసేవారు. కానీ, ఇప్పుడు ప్రతి రంగంలోనూ అద్భుతాలను చూసి ఆశ్చర్యపోతున్నారు. యువత మన సంస్కృతికి అద్దం పట్టే ఒరిజినల్ ఇండియన్ కంటెంట్‌ను రూపొందిస్తోంది. అక్టోబరు 28న 'వరల్డ్ యానిమేషన్ డే' జరుపుకోనున్నాం. ఇండియా గ్లోబల్ యానిమేషన్ పవర్ హౌస్‌గా మార్చేందుకు సంకల్పించాలి' అని మోడీ పిలుపునిచ్చారు.

# ప్రజలకు మరింత చేరువగా విమాన సేవలు

(మొదటిపేజీ తరువాయి)
దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు, విశాఖ ఎయిర్‌పోర్టు అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

**నూతన సర్వీసుల వేళలు**

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఉదయం 9.35 గంటలకు విశాఖలో బయలుదేరి 10.35 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రాత్రి 7.55 గంటలకు బయలుదేరి తొమ్మిది గంటలకు విశాఖ చేరుతుంది. ఇండిగో సర్వీసు రోజూ రాత్రి 7.15 గంటలకు విజయవాడలో బయలుదేరి 8.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 8.45 గంటలకు విశాఖలో బయలుదేరి, 9.50 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. వైఎస్ఆర్ జిల్లాలోని కడప ఎయిర్ పోర్టులో కడప–హైదరాబాద్ ఇండిగో కనెక్టింగ్ విమాన సర్వీసును రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.

# నేడు మీకోసం
## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి-సూర్య వాస్తవం:** ఈనెల 28వ తేదీ సోమవారం(నేడు) తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని..ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

# 26న పార్లమెంటు ప్రత్యేక భేటీ

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నవంబరు 26న పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకంగా సమావేశం కానున్నాయి. 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించిన పార్లమెంటు సెంట్రల్ హాల్లోనే ఉభయ సభల సభ్యులు సమావేశమవుతారు. రాజ్యాంగానికి ఆమోదం లభించినప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ ఆర్టికల్స్, చట్టాల్లో జరిగిన మార్పులు, చేర్పుల గురించిన విషయాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. కాగా, గతంలో నవంబరు 26న జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. అయితే 2015లో అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని ఆ రోజును రాజ్యాంగ దినోత్సవంగా మార్చారు. వచ్చే నవంబరు 26 నాటికి మన రాజ్యాంగం ఆమోదం పొంది సరిగ్గా 75 ఏళ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో ఆ రోజున పార్లమెంటు ఉభయసభలను ప్రత్యేకంగా సమావేశపర్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# రాష్ట్రంలో పాలన గాడి తప్పింది

- మూసీపై రేవంత్‌రెడ్డి ప్రణాళికను బయటపెట్టాలి
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, జి.కిషన్‌రెడ్డి



**హైదరాబాద్-సూర్య వాస్తవం:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గాడితప్పిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజల్లోనూ తీవ్ర అసంతృప్తి పెరిగిపోతున్నదని చెప్పారు. మూసీపై తన ప్రణాళిక ఏంటి? అసలు డీపీఆర్ ఏది? ఎన్ని భూములను అమ్ముతారు? తదితర ప్రశ్నలకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమీ తేడా లేదని తేలిపోయిందన్నారు. ఇటు ఉద్యోగులు, అటు పోలీసులు, మరోవైపు ప్రజలు, రైతులు, ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. పీఆర్సీ పై ప్రభుత్వానికి స్పష్టత లేదని విమర్శించారు. కానిస్టేబుళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆరు గ్యారంటీల హామీ విషయంలో నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్న తీరుగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితే బాగా లేదంటున్నారు.. మూసీకి లక్షన్నర కోట్ల రూపాయలు ఎక్కడ నుంచి తెస్తారని ప్రశ్నించారు. మూసీ విషయంలో నల్లగొండ ప్రజలను కాంగ్రెస్ నేతలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేసిన దోపిడీ..కాంగ్రెస్ ప్రభుత్వ పది నెలల కాలంలో తారాస్థాయికి చేరుకున్నదని ఆరోపించారు. రియల్టర్లను కాంగ్రెస్ నేతలు వేధిస్తున్నారని విమర్శించారు. హరీశ్‌రావు, కేటీఆర్ నోటికొచ్చినట్టు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. కేటీఆర్ శిఖండి పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. రేవ్ పార్టీపైనా, రాష్ట్రంలో డ్రగ్స్ కేసులపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫామ్‌హౌస్ ఫైల్స్ కేసీఆర్ కుట్ర అని పోలీసులే చెప్పారని తెలిపారు. గాంధీ స్మృతివనం అభివృద్ధి చేయడంపై తమకేం అభ్యంతరం లేదన్నారు. గాంధీ సామ్యవాద సిద్ధాంతాన్ని తాము కూడా నమ్ముతున్నామని చెప్పారు.

# అభివృద్ధి వికేంద్రీకరణ దిశగా అడుగులు

(మొదటిపేజీ తరువాయి)
ప్రకాశం జిల్లాలో బయోఫ్యూయల్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. డిసెంబరు నుంచి అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. కృష్ణా, గుంటూరు రీజియన్‌లో 5 బిలియన్ డాలర్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని చెప్పారు.
గోదావరి జిల్లాల్లో ఆక్వా ఎక్స్‌పోర్ట్స్, పెట్రో కెమికల్స్, గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా రంగాలపై దృష్టిసారించామని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా ఉన్న విశాఖపట్నంలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ డేటా సెంటర్ రాబోతుందని వెల్లడించారు. భారత్‌లో డాటా రెవెల్యూషన్ రాబోతోందన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని పరిశ్రమవర్గాలు అంచనా వేస్తున్నాయని, ఇందులో రాష్ట్రం కీలకపాత్ర పోషించబోతోందని తెలిపారు. అమెరికాలోని వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వచ్చి రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గన్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ప్రపంచ ప్రఖ్యాత డాటా సేవల సంస్థ ఈక్వెనెక్స్ డాటా సెంటర్ కేంద్ర కార్యాలయాన్ని మంత్రి లోకేష్ ప్రారంభించారు.



## ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేయాలి

**శాన్‌ఫ్రాన్సిస్కో(అమెరికా)-ఆంధ్రనాడు, అక్టోబర్ 27:** భారత్‌లో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రఖ్యాత డేటా సేవల సంస్థల అధికారులను కోరారు. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో మంత్రి లోకేశ్ రెండో రోజు అమెరికా పర్యటన కొనసాగుతోంది. ఆదివారం శాన్‌ఫ్రాన్సిస్కోలో ప్రఖ్యాత డేటా సేవల సంస్థ ఈక్వెనెక్స్ డేటా సెంటర్ గ్లోబల్ ఎండీ కౌషిక్ జోషి, సీనియర్ స్ట్రాటజిక్ సేల్స్ ఇంజినీర్ రాబర్ట్ ఎలెన్‌లతో లోకేశ్ భేటీ అయ్యారు. తమ కంపెనీ అందిస్తున్న డేటా సేవలు, కార్యకలాపాలను సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 260కి పైగా ఇంటర్నేషనల్ బిజినెస్ ఎక్స్ఛేంజి డేటాసెంటర్ల నెట్ వర్క్ కలిగి ఉందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ ఏర్పాటుకు గల అనుకూలతలను మంత్రి లోకేశ్ వారికి వివరించారు. ఏపీ ప్రభుత్వం ప్రకటించిన ఎలక్ట్రానిక్స్ పాలసీలో పవర్ సబ్సిడీ, స్టాంప్ డ్యూటీ మినహాయింపు వంటి రాయితీలతో పాటు మెరుగైన ప్రోత్సాహకాలను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని చెప్పారు. భారత్‌లో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈక్వెనెక్స్ ముందుకు వస్తే తాము అన్నివిధాలా సహకారాలు అందిస్తామని లోకేశ్ తెలిపారు.

# యాదవులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి

- ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సదర్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్-సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వమే ఏటా సదర్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పశుసంపద వృద్ధికి యాదవులు చేస్తున్న కృషి చాలా గొప్పదనీ, వారు రాజకీయంగా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ నేతృత్వంలో తెలంగాణ సదర్ సమ్మేళనం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దున్నపోతు లను అందంగా అలంకరించి, వాటితో పలు విన్యాసాలు చేయించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్ నగరాభివృద్ధిలో యాదవుల పాత్ర ప్రముఖమైనదని చెప్పారు. నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమనీ, ఇకపై ఏటా రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా వీటిని నిర్వహిస్తుందన్నారు. సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాల న్నారు. యాదవులు రాజకీయంగా ఎదగాలనే అనిల్‌కుమార్ యాదవ్‌ను రాజ్య సభకు పంపించామన్నారు. భవిష్యత్‌లో రాజకీయాల్లో యాదవులకు సము చిత స్థానం కల్పిస్తామన్నారు. అప్పట్లో మూసీ పరివాహక ప్రాంతాల్లో యాద వులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారనీ, మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దామనీ చెప్పారు. నగరాభివృద్ధికి యాదవులు అండగా నిల వాలనీ, ఎన్ని దుష్టశక్తులు అడ్డొచ్చినా హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేబాధ్యత కాంగ్రెస్‌పార్టీదేనని అన్నారు. మూసీ పరివాహక ప్రాంత వాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నామని తెలిపారు. కురు క్షేత్రంలో అధర్మం ఓడిందనీ, యాదవులు ధర్మంవైపు నిలబడాలని కోరారు.

## ఎన్ని కేసులు పెట్టినా
# కాంగ్రెస్‌పై పోరాటం ఆగదు

- ❖ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్‌పై పోరాటం ఆగదు
- ❖హామీలు అమలు చేయలేకనే మా కుటుంబాలపై దాడులు
- ❖గృహ ప్రవేశ ఫంక్షన్ రేవ్ పార్టీ ఎలా అవుతుంది
- ❖సీఎం రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- ❖బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక

**హైదరాబాద్-సూర్య వాస్తవం:** ఎన్ని కేసులు పెట్టినా, జైళ్లకు పంపినా కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాటం అగదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తన బావమరిది రాజ్ పాకాలకు చెందిన ఫామ్‌హౌస్ దాడి కేసుకు సంబంధించి ఆయన ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. 11 నెలల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతు భరోసా, రుణమాఫీ, మూసీ సుందరీకణ, ఆరు గ్యారెంటీల అమలు, బంధువులకు అక్రమ కాంట్రాక్టులు కట్టబెట్టడం లాంటి అంశాలపై తమ పార్టీ నేతలు, కార్యకర్తలు చేస్తున్న పోరాటం తట్టుకోలేక తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసినా కేసీఆర్ నేర్పిన ఉద్యమ బాటలో నడుస్తామే తప్ప ఎవరికి తలవంచమని స్పష్టం చేశారు. తాము లేవనెత్తిన అంశాలపై సమాదానం చెప్పలేక కుటుంబ సభ్యులు, బంధువుల మీద కేసులు పెట్టి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

"రాజ్ పాకాల ఉంటున్నది ఫామ్‌హౌస్ కాదు. ఆయన కట్టుకున్న సొంత ఇల్లు. గృహప్రవేశం చేసి బందువులకు చిన్న దావత్ ఇచ్చారు. 70 ఏండ్ల వయసున్న వారి నుంచి రెండేండ్ల



పసిపిల్లలున్నారు. అలాంటప్పుడు అది రేవ్ పార్టీ ఎలా అవుతుంది. ఉదయం అబ్కారీ శాఖ అధికారులు ఎలాంటి డ్రగ్స్ దొరక లేదని స్వయంగా చెప్పారు. 14 మందిలో ఒకరికి పాజిటివ్ వచ్చింది. ఆయన ఎక్కడ డ్రగ్ తీసుకున్నారో విచారణ చేయాల్సింది పోయి అందరికి అంటగట్టడం దుర్మార్గం. రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ సర్కార్ చౌకబారు చర్యలకు పాల్పడుతున్నది" అని కేటీఆర్ విమర్శించారు.

# ఉల్లి రైతు కంట కన్నీరు..!

## - వర్షంతో దెబ్బతిన్న ఉల్లి పంటలకు నష్టపరిహారం చెల్లించాలి





**దువ్వూరు - సూర్య వాస్తవం:** ఇటీవల కురిసిన వర్షాల వల్ల కె.పి ఉల్లి, పెద్ద బళ్ళారిఉల్లి రకం పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు కోరుతున్నారు. దువ్వూరు మండలంలోని పెద్దబళ్లారి రకం, కె.పి ఉల్లి రకం ఉల్లి గడ్డల సాగుచేసిన రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దువ్వూరు మండలంలోని గుడిపాడు, రామాపురం, మీర్జా ఖాన్ పల్లె, సంగటి తిమ్మాయపల్లె, గొల్లపల్లె, చిన్నసింగనపల్లె, పెద్ద సింగనపల్లె, చల్లబసాయపల్లె, మదిరేపల్లె, నీలాపురం, దాసరిపల్లె, దువ్వూరు, మూడిండ్లపల్లె, రాంసాయినగర్ తదితర గ్రామాల్లో పెద్ద బళ్ళారి రకం, కె.పి ఉల్లి రకం ఉల్లి పంట సాగుచేసిన గ్రామాల్లో పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, కొనుగోలుచేసేవారు లేక కల్లాల్లోనే ఉంచుకున్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ కడప జిల్లాలో నేఎక్కువగా ఉల్లిపంట(ఎర్రగడ్డ) దువ్వూరు మండలంలోనే పంట సాగు చేశారని రైతులు పేర్కొంటున్నారు. అయితే పెద్ద బళ్ళారి రకం ఉల్లి గడ్డలు ప్రస్తుతం వ్యాపారస్తులు ధర క్వింటాలుకు 1000 నుండి 1500 రూపాయలు ఉందని దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో వున్నారు. తాడేపల్లిగూడెం, కోయంబేడు, మద్రాసు మార్కెట్ వ్యాపారులు ఎర్రగడ్డలు మార్కెట్కు తీసుకురావద్దని కనీసం రవాణాచార్జీలు కూడా రావని సూచిస్తున్నారన్నారు. కొంతమంది రైతులు తాడేపల్లిగూడెం తీసుకుపోగా రవాణాచార్జీలు కూడా రాని దుర్భర స్థితి ఏర్పడిందన్నారు. అయితే బహిరంగ మార్కెట్లో పెద్ద బళ్ళారి ఉల్లి కిలో 60 రూపాయలు పలుకుతున్నప్పటికీ రైతు వద్దకు వచ్చేసరికి కనీసం కిలో 10 రూపాయలు ధర కూడా లభించడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా రైతుల వద్ద కొనుగోలు చేసి ప్రజలకు రైతు బజార్లలో అందజేస్తే అటు రైతులకు ఇటు ప్రజలకు మంచి జరుగుతుందని అలాగే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దళారీలు సిండికేట్ గా ఏర్పడి రేటు తగ్గిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 30 లారీల పెద్ద బళ్ళారి ఉల్లిగడ్డలు తయారై అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని రైతన్నలు తెలుపుతున్నారు. సోమవారం నుంచి మిగతా పెద్ద బళ్ళారి రైతులు కూడా ఉల్లి పంటను పికెందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం తక్కువ ధరకే ఉల్లిగడ్డలను అందజేయడం ద్వారా పెద్ద బళ్ళారి ఉల్లికి కనీసంమద్దతు ధర క్వింటాలుకు 3500 రూపాయల మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల వద్ద కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. పెద్ద బళ్ళారి,కె.పి ఉల్లిపంటలు సాగు చేసి పంట పండించాలంటే దాదాపు 100 నుంచి 120 రోజులు సమయం పడుతుందని సేద్యం, విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు కూలి రేట్లు అన్ని విపరీతంగా పెరిగాయని రైతులు అప్పుచేసి కనీసం ఒక ఎకరాకు 60 వేల నుంచి 70 వేల రూపాయలు పంట సాగుకు పెట్టుబడి ఖర్చు అవుతున్నాయని రైతన్నలు తమ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కనీసం పెట్టుబడి వచ్చే పరిస్థితి కూడా లేదని అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉన్నామన్నారు. అందులోనూ ఈ ఖరీఫ్ లో వానలు లేకపోవడంతో పంట బాగుంది అనుకున్న సమయంలో తుఫాన్ లు రావడంతో ఉల్లి పంటలకు తెగుళ్లు అధికంగా రావడంతో పంట దిగుబడి కూడా తగ్గిందని కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి రైతుకు లేదని, ఎడతెరపి లేని వర్షాల వల్ల చేతికొచ్చిన పంట చేతిలోనే ఉండిపోయిందన్నారు. కావున తక్షణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధర ప్రకటించాలని రైతులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉద్యానవనఅధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు కనీస మద్దత్తు ధర ప్రకటించి మండలంలోని రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అలాగే కేపిఉల్లి పంట గత 50 ఏళ్ల చరిత్రలో ఏప్పుడు ఇంత తీవ్రంగా పంటలు దెబ్బ తినలేదని మండల ఉల్లి రైతులు తెలుపుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వాతావరణం అనుకూలించక పూర్తిగా తెగుళ్లతో దెబ్బతిందని, కె.పి ఉల్లి పంట రైతులు అమ్మకం చేసినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు టాక్స్ రూపంలో లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని రైతులు తెలుపుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు స్పందించి కేపీ ఉల్లి పంట సాగు చేసిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు పేర్కొంటున్నారు. కేపీ ఉల్లి గడ్డలను మనదేశంలో తినడానికి పనికిరాకపోతే ఇతర దేశాలైన సింగపూర్ మలేషియా హాంకాంగ్ థాయిలాండ్ తదితర దేశాలకు ఎక్స్పోర్ట్ ద్వారా ఎగుమతులు అవుతాయని రైతులు తెలుపుతున్నారు. ఇలాంటి విదేశాలకు ఎగుమతులు పంపే గొప్ప పంటను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పాపాన పోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పంటలు ఎలా అమ్ముకోవాలి:** నాకు ఐదు ఎకరాల పొలం ఉన్నది అందులో రెండు ఎకరాల 50 సెంట్లు పెద్ద బళ్ళారి ఉల్లి పంట సాగు చేశాను. ఎకరాకు 70 నుంచి 80 వేల రూపాయల వరకు ఖర్చు అయినది. ప్రస్తుతము పంట చేతికి వచ్చింది ఇటీవల వచ్చిన తుఫాన్ కారణంగా కుళ్ళు తెగులు సోకింది. వెంటనే ఉల్లిగడ్డలను అమ్ముకోకపోతే దెబ్బతింటాయని రైతు అంటున్నారు. ఉల్లిగడ్డలు పీకి సంచలకు పోయించాను, వ్యాపారస్తులు గత నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఇతర ప్రాంతాలకు తీసుకెళ్ళ దామంటే అక్కడ ఎలా రేటు పలుకుతాయని దిగులు చెందుతున్నాము, అని చిన్న సింగన పల్లె గ్రామానికి చెందిన బూరగల చిన్న నరసింహులు అనే రైతు తెలిపారు. ప్రభుత్వం మార్కెట్ ద్వారా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని తెలిపారు.

## జాతీయ జెండా సగర్వంగా ఎగరాలంటే

# బలమైన ప్రభుత్వ రంగ సంస్థలు అవసరం






- విద్య, వైద్యం, ప్రభుత్వ రంగం ఉమ్మడి అజెండాగా దేశంలో పోరాటాలు సాగాలి
- కార్పొరేట్లతో అమరావతి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కావు
- జియో నుంచి బీఎస్ఎన్ఎల్ వైపు ప్రజల చూపు మల్లుతోంది
- ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టగలం
- ఉత్తరాంధ్ర మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ

**కడప సిటి - సూర్య వాస్తవం:** మన దేశపు మువ్వన్నెల జాతీయ పతాక సగర్వంగా ఎగరాలంటే ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, కోల్, స్టీల్, రైల్వే, బిఎస్ఎన్ఎల్, డిఫెన్స్, విద్యుత్ తదితర రంగాల్లోని ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం బలహీనపరచడం మానుకోవాలని ఉత్తరాంధ్ర మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ అన్నారు. స్థానిక డివిజనల్ కార్యాలయ ఆవరణలో ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 'ప్రభుత్వ రంగ సంస్థలు ఈ దేశానికి ఎందుకు అవసరం?' అనే అంశంపై జరిగిన సెమినార్ లో ఆయన మాట్లాడుతూ అన్ని సంక్షోభాల నుండి భారతదేశాన్ని ప్రభుత్వ రంగమే కాపాడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మాట వరసకు ఆత్మనిర్భరత అంటున్నదని కానీ ఆచరణలో ప్రభుత్వ రంగ సంస్థలకు వాటి కార్యకలాపాలని అవే నిర్ణయించుకునే 'ఫంక్షనల్ అటానమీ' ఇవ్వడం లేదని అన్నారు . దేశంలో రైతుల ఆత్మహత్యలకు కేవలం వ్యవసాయ సంక్షోభమే కారణం కాదని, విద్యా వైద్య రంగాలు ప్రైవేటీకరణకు గురి కావడం రైతుల జీవితాల్ని ఛిద్రం చేయడంతో బ్రతకలేక, దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను, అమరావతిని కార్పొరేట్ సంస్థల ద్వారా అభివృద్ధి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చెప్పే మాటలు అసంబద్ధమని, ఇందుకు ప్రభుత్వ రంగ సంస్థలే శరణ్యమని, ఒకప్పుడు బాగా వెనుకబడిన విశాఖపట్టణం గొప్ప ఆర్థిక రాజధానిగా ఈ మూడు దశాబ్దాలలో రూపాంతరం చెందడం ఇందుకు సజీవ ఉదాహరణ అని అన్నారు. ప్రైవేటీకరణ మత్తులో పాలకులు మాత్రమే ఉన్నారని, ప్రజలు దీనిని పూర్తిగా తిరస్కరిస్తున్నారని అన్నారు. రిలయన్స్ జియో పై వినియోగదారులు నమ్మకం కోల్పోవడమే దీనికి తాజా సూచిక అని అన్నారు. కార్పొరేట్ మీడియా సృష్టిస్తున్న మాయాజాలాన్ని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావి వర్గం సమర్థంగా ఎదుర్కోవడం ద్వారా ప్రైవేటీకరణ దాడిని తిప్పి కొట్టగలమని అన్నారు. జస్టిస్ వై వి చంద్రచూడ్ పెన్షన్ ఒక విడదీయరాని కార్మికుల హక్కు అని తీర్పు చెప్పారని, మారిన పరిస్థితుల్లో పాత పెన్షన్ స్కీం సాధించుకోవడం అసాధ్యం కాదని అన్నారు. అధ్యయనం, అవగాహన, ఉమ్మడి కార్యాచరణ ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలని, తద్వారా దేశ స్వావలంబనను కాపాడుకోవచ్చని అన్నారు. ఎల్ఐసి ని రెండు దశాబ్దాల ప్రైవేటు పోటీ తర్వాత కూడా అగ్రశ్రేణిలో సిబ్బంది నిలబెట్టుకోవడం దీనికి ఉదాహరణ అని అన్నారు. డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సంఘాల నాయకులు రఘునాథ్ రెడ్డి, వసుప్రద, శంకర్రావు, మహేశ్వర్ రెడ్డి, సంజయ్, నిత్యానంద రెడ్డి (ఇన్సూరెన్స్), శ్రీనివాసుల రెడ్డి (సిఐటియు), లక్ష్మీ రాజా (యుటిఎఫ్), సుధాకర్, సుబ్బారావు (బిఎస్ఎన్ఎల్), అజీజ్, సాయికుమార్ (బ్యాంకింగ్), శివశంకర్ (విద్యుత్), సుబ్బారెడ్డి (పోస్టల్), రమణ (ఎస్సీ అధికారుల సంఘం), ఆచార్య రాంప్రసాద్ రెడ్డి (వై వి యు), నరసింహారెడ్డి (జె వి వి), దస్తగిరి రెడ్డి (రైతు) పాల్గొన్నారు. వీరితో పాటు ఎల్ఐసి యూనియన్ నాయకులు అక్బర్, సుధీకర్, అయ్యవారు రెడ్డి, వారిజాతమ్మ, రాజు, రత్నకిషోర్, రఘు, కుమార్, చిన్నయ్య, సాదక్, శ్రీనివాసులు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** మండలంలోని బుగ్గలేటి పల్లి - కొత్తపేట సమీపంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి అభిషేకాలు నిర్వహించిపట్టు వస్త్రాలతో అలంకరించారు. కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని జంతుబలులు చేశారు. అనంతరం ఆలయప్రాంగణంలో గలపచ్చని చెట్ల మధ్య బంధుమిత్రులతో విందు భోజనాలను ఆరగించారు. అలాగే ఆలయ సమీపంలోని వీరభద్ర స్వామి, అక్కదేవతలు, వైద్యనాథేశ్వరుడు, ఆంజనేయస్వామి, సాయిబాబాలకు ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు.

## జిల్లాలో 333 దుకాణాలకు అనుమతులిచ్చాం

### - డీఎఫ్‌వో అనిల్ కుమార్




**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లాలో 333 తాత్కాలిక దుకాణాలు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామని అన్నమయ్య జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్ తెలిపారు. ఆదివారం మదనపల్లె ఫైర్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. దీపావళి సందర్భంగా ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాణాసంచ కాల్చేటప్పుడు చిన్న పిల్లలు, పెద్దలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక మిషన్ కాంపౌండ్, బీటీ కాలేజీ గ్రౌండ్, వేంపల్లి, కదిరి రోడ్డు లోని మసీదు కాంప్లెక్స్ మైదానం లలో షాపులు ఏర్పాటుకు స్థలం అనువైనదా అవునా కాదా అని పరిశీలించారు జిల్లా అగ్నిమాపక అధికారి పరిశీలించి వ్యాపారస్తులకు తగు సూచనలు తెలియజేశారు. టపాసులకు దుకాణాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మదనపల్లె అగ్నిమాపక అధికారి శివప్ప సిబ్బంది పాల్గొన్నారు.

## దారి సమస్యకు పరిష్కారం



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** మదనపల్లె మండలం, కొండామర్రిపల్లి పంచాయతీ ఇసుక నూతపల్లి గ్రామంలో గమ్ ఫ్యాక్టరీ సమీపంలోని రోడ్డును అక్రమార్కులు ఆక్రమించుకుని కబ్జా చేయడంతో గ్రామస్థులు దారి కేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ దారి సమస్యను గ్రామస్థులు శనివారం ఎమ్మెల్యే షాజహాన్ భాష దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ, పోలీసు అధికారులతో కలిసి శనివారం రాత్రి దారి సమస్య ఉన్న ప్రాంతాన్ని సందర్శించారు. దారిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను అధేశించారు. వెంటనే కాలనీకి రోడ్డు వేయాలని స్థానిక టీడిపి నాయకులు జయరాం యాదవ్, వెంకటరమణ యాదవ్, కృష్ణమూర్తి లను ఆదేశించారు. దీంతో నాయకులు ఆదివారం జెసిబి పెట్టి కాలనీ కి రోడ్డు వేశారు. ఎన్నో ఏళ్లుగా సమస్య గా ఉన్న దారి ఏర్పాటు కావడంతో కాలనీ ప్రజలు, మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మదనపల్లెలో ఆదివారం కలకలం రేపింది. ఘటనపై తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు.. స్థానిక బెంగుళూరు రోడ్డు, చిప్పిలి సమీపంలోని సురభి కాలనీలో కాపురం ఉండే షేక్ జబీఉల్లా భార్య షేక్ మెహజాన్ (29) ఆదివారం కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపం చెందింది. ఈ క్రమంలో ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు వెంటనే ఆమెను స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించిన ఆమె ఆరోగ్యం కుదుటపడక పోవడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. అక్కడ నుండి ఆమెను తిరుపతి రుయాకు తరలించగా సాయంత్రం మృతి చెందింది. మహిళ బలవన్ మరణం చెందడం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## సోమల కొండారెడ్డి మృతికి రెడ్యం సోదరుల సంతాపం



**మైదుకూరు - సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం, సన్నుపల్లె గ్రామానికి చెందిన సోమల కొండారెడ్డి (60) శనివారం సాయంత్రం పొలం వద్దకు వెళ్ళి దివ్య చక్రవాహనంలో వస్తూ మిడతూరు మాలవాడ వద్ద అదుపు తప్పి క్రిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించారు. వైఎస్సార్ సిపీ నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వైఎస్సార్ సిపీ నేత, కేసి కెనాల్ ప్రాజెక్ట్ వైస్-చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు ఆదివారం ఉదయం వారి స్వగృహం సన్ను పల్లెలో కొండారెడ్డి మృతి దేహం పై పూలమాలవేసి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. మా కుటుంబానికి సోమల కుటుంబానికి ఎంతోకాలం అనుబంధం ఉందని, మాకు అత్యంత ఆప్తుడైన కొండారెడ్డి మృతి అత్యంత బాధాకరమని రెడ్యం సోదరులు ఆవేదన వ్యక్త పరిచారు.

# నూతన జాస్ అలుకాస్ షోరూమ్ ప్రారంభం

## - జ్యోతి ప్రజ్వలన చేసిన చిత్తూరు ఎమ్మెల్యే, ప్రముఖ సినీనటి ఐశ్వర్య రాజేష్




**చిత్తూరు– సూర్య వాస్తవం :** చిత్తూరు నగరంలోని పలమనేరు రోడ్డులో నూతన జాస్ అలుకాస్ షోరూమ్‌ను ప్రముఖ సినీనటి ఐశ్వర్య రాజేష్, స్థానిక చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌తో కలిసి ఆదివారం ఉదయం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జాస్ అలుకాస్ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. చిత్తూరు ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలకు చాలా సంతోషంగా ఉందని ప్రముఖ సినీనటి ఐశ్వర్య రాజేష్ తెలిపారు. ఆదివారం నగరంలో ఓ ప్రముఖ జ్యువలరీ దుకాణాన్ని ప్రారంభించడానికి వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలకు, తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తను ప్రారంభించే రెండవ షో రూమ్ అన్నారు. తన సినిమాలను విజయవంతం చేస్తూ, చిత్ర పరిశ్రమంలో తనను ఆదరిస్తున్న అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముదా, టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరి వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాళ్లబూదుగూరు ఎన్టీఆర్ కాలనీకి మహర్దశ

**శాంతిపురం – సూర్య వాస్తవం:** శాంతిపురం మండలం రాళ్లబూదుగూరు ఎన్టీఆర్ కాలనీలో ముళ్లపొదలు చెత్త దిబ్బలను శనివారం గ్రామ కార్యదర్శి సాదిక్ అలి, గ్రామ సర్పంచ్ లక్ష్మీ మురుగేష్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించారు. ఎన్టీఆర్ కాలనీనందు 50 కుటుంబాలు నివసిస్తున్నన్నారు. అప్పటి ప్రభుత్వం ఎన్టీఆర్ కాలనీలో నీటి సౌకర్యం,విద్యుత్ దీపాల సౌకర్యం కనీసం కాలనీలలోకి వెళ్లడానికి వీలులేక చాలా ఇబ్బందులు పడ్డారని గత ప్రభుత్వం నిర్వీర్యం చేశారని. ఎన్నోసార్లు అప్పటి అధికారులకు నాయకులకు విన్నవించు కున్న ఫలితం లేకపోయిందని స్థానిక నేతలు దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం రాగానే వీధి వీధికి వీధి దీపాలు, నీటి సౌకర్యం, నీటి ట్యాంకు, పైపులైన్లు ఏర్పాటు చేశామని త్వరలో సిమెంటు రోడ్లువేసి, ఎన్టీఆర్ కాలనీని మోడ్రన్ కాలనీగా మార్చుతామని నాయకులు చెప్పు కొచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు జయరాజు,నవ్యశ్రీ కుమార్, బసవరాజు,మురళి, మాజీ కో ఆప్షన్ సభ్యులు వాజిద్, సుల్తాన్, రామన్న పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి ఆటో యూనియన్ ఆయుధ పూజ



**రేణిగుంట – సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం చత్రపతి ఆటో యూనియన్ రేణిగుంట రైల్వే స్టేషన్ దగ్గర ఆయుధ పూజ అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐపీఎఫ్ సందీప్ ఆయుధ పూజ కార్యక్రమానికి విచ్చేశారు. చత్రపతి ఆటో యూనియన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆయుధ పూజ అంగరంగ వైభవంగా జరుపుకుంటామని తెలియజేశారు. ఆటోలకి పూలమాలవేసి ఆయుధ పూజ అంగరంగ వైభవంగా జరుపుకున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పాల్యం, సెక్రెటరీ దాము, క్యాషియర్ రాజా, జాయింట్ సెక్రెటరీ రాజారాం, క్యాషి యర్ రాజా, జాయింట్ క్యాషియర్ జేమ్స్ , కమిటీ నెంబరు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కారం

## - అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి– సూర్య వాస్తవం:** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు నేడు సోమవారం ఉదయం 10.గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# పొర్లు దండాలతో గంగమ్మ మొక్కుబడి తీర్చుకున్న చవిటి వెంకటేసు



**రాయచోటి– సూర్య వాస్తవం:** మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజవర్గం ఎమ్మెల్యేగా గెలిస్తే లక్కిరెడ్డిపల్లి మండలంలోని చౌటపల్లి నుంచి గంగమ్మ గుడి వరకు పొర్లు దండాలతో గంగమ్మ చెంతకు వస్తానని గతంలో మొక్కుకోవడం జరిగిందని చెవిటి వెంకటేష్ తెలిపారు. దీంతో ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో మండలంలోని చౌటపల్లి నుంచి గంగమ్మ గుడి వరకు వెంకటేశు పొర్లు దండాలతో గంగమ్మ గుడి వరకు వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా గెలిస్తే పొర్లు దండాలతో చౌటుపల్లి నుంచి గంగమ్మ గుడి వరకు వస్తానని అమ్మవారికి మొక్కుకోవడం తనకెంతోగర్వంగాఉందన్నారు. చెవిటి వెంకటేశు పొర్లు దండాలతో గంగమ్మ చెంతకు రావడం గంగమ్మ తల్లి ఆయననుఆశీర్వదించాలన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని ప్రజలు తనమీద ఎంతో ప్రేమ, అభిమానంతో నన్ను గెలిపించారని రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : కలెక్టర్



**చిత్తూరు– సూర్య వాస్తవం :** అక్టోబర్ 28 తేదీన సోమవారం చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్‌లోని నూతన సమావేశపు మంది రంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో పాటు నియోజక వర్గ, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరు కావాలని ఆదేశించారు.

# కూలడానికి సిద్ధంగా కరెంటు స్తంభాలు

## - పట్టించుకోని విద్యుత్ అధికారులు




**బంగారుపాళ్యం – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మండల పరిధిలోని రాగిమానుపెంట పంచాయతీ ఎగువ రాగిమానుపెంట గ్రామం లో ఇండ్ల మధ్యలో కూలడానికి కరెంటు స్తంభాలుసిద్ధంగా ఉన్నాయి. కరెంటు తీగలు ఇంటి పైన ఉండడంతో అనేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు తెలిపిన పట్టించుకోని వైనంగా మారింది. ఇండ్లపై ఉన్న పెద్ద లైను గతం లో విద్యుత్ షాక్ గురైన త్రిలోకనాతం నాయుడు, కేసువులునాయుడు త్యాగారాజులు నాయుడు ఇంటి వద్ద కూలడానికి కరెంటు స్థంబాలుసిద్ధంగా ఉన్నాయి. గ్రామస్థులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో కరెంటు సమస్యలు పరిష్కరించాలని వారి కుటుంబ సభ్యులు కోరారు.

# ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావ్‌ను కలిసిన జనసేన నాయకుడు



**బంగారుపాళ్యం – సూర్య వాస్తవం:** చిత్తూరు నగరంలోని స్థానిక ఎంపీ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన చిత్తూరు జిల్లా నాయకులు ఎం. మహేష్ స్వేరో, స్థానిక సమస్యలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. మహేష్ స్వేరో మాట్లాడుతూ డిల్లీలో ఉన్నా సరే ఎల్లపుడూ చిత్తూరు జిల్లా అభివృద్ధి కోసం, చిత్తూరు ప్రజల అభివృద్ధి కొరకు ఎంపి చేస్తున్న విశిష్ట కృషి అందరికీ ఆదర్శనీయమని తెలిపారు, గౌరవ ఎంపి దగ్గుమల్ల ప్రసాద రావు ఆధ్వర్యంలో చిత్తూరు పార్లమెంట్ మరింత రెట్టింపు స్థాయిలో అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తిరుపతి ప్రెస్‌క్లబ్ అధ్యక్షున్ని కలసిన 10టీవీ రిపోర్టర్స్



**బంగారుపాళ్యం– సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం పరిధిలోని 10టీవీ రిపోర్టర్‌లు చిత్తూరు జయచంద్ర, పూతలపట్టు వి.గోపి ఆదివారం మధ్యాహ్నం శ్రీనివాసం ఎదురుగా గల తిరుపతిలోని 10టీవీ ఆఫీస్ నందు తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు 10టీవీ బ్యూరో మురళిని మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు బొకే అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ నందు 10టీవీ బ్యూరోగా ఉన్న మురళి ఎన్నడూ లేని విధంగా 350 ఓట్లు మెజారిటీకి పైగా సాధించడం పట్ల ఎంతో గర్వకారణంగా ఉందని ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన జయచంద్ర, గోపి, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పంచరామాలకు 350 బస్సులు

**విజయవాడ – సూర్య వాస్తవం :** కార్తికమాసం నవంబర్ 2 నుంచి ప్రారంభం కాబోతోంది. ఈ మాసంలో పరమ శివుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. కార్తిక సోమవారం నాడు శైవక్షేత్రాలను దర్శిస్తే పుణ్యం లభిస్తుందని నమ్ముతారు. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్టి దృష్ట్యా ఆర్టీసీ బస్సులు నడిపేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.కార్తిక మాసంలో ఎక్కువ మంది భక్తులు పంచారామాలు, త్రిలింగ దర్శినం కోసం వెళ్తుంటారు. దీంతో వారికి తగ్గట్టు ఏపీఎస్ ఆర్టీసీ ప్యాకేజీలను ఆఫర్ చేస్తోంది. ఈ ప్యాకేజీలతోపాటు.. వనభోజనాలు, ఆలయాల సందర్శన కోసం చాలా మంది ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకున్నారు. వీటి కారణంగా గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ఆదాయం సమకూరింది. ఈ నేపథ్యంలో.. ఈసారి కూడా గతేడాది కంటే ఎక్కువ సంఖ్యలో బస్సులను సిద్ధం చేస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా నుంచి పంచారామాలు, శైవ క్షేత్రాలకు ఈ ఏడాది 350 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. విజయవాడ నుంచి 150, జగ్గయ్యపేట నుంచి 34, తిరువూరు నుంచి 34, ఇబ్రహీంపట్నం నుంచి 25, విద్యాధరపురం నుంచి 15, ఆటోనగర్ నుంచి 30, గవర్నర్‌పేట 1 నుంచి 22, గవర్నర్‌పేట 2 డిపో నుంచి 40.. ఇలా మొత్తం ఒక్క ఎన్టీఆర్ జిల్లా నుంచే 350 ప్రత్యేక బస్సులను శైవ క్షేత్రాలకు నడిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈసారి డిమాండ్ ఎక్కువగా ఉండొచ్చని గతం కంటే సర్వీసులను పెంచినట్టు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. పంచారామాల ప్యాకేజీ కింద ఒకేరోజు భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, అమరావతి, సామర్లకోటలో క్షేత్రాలను దర్శించుకునే వీలు కల్పించారు. డిమాండ్‌ను బట్టి అరుణాచలం, సముద్ర స్నానాలకు కూడా బస్సులను తిప్పనున్నట్టు ఆర్టీసీ ఆఫీసర్లు చెబుతున్నారు.మరోవైపు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మహానంది, యాగంటి, శ్రీశైలం ఆలయాలకు ఒకటిన్నర రోజులో వెళ్లి వచ్చేలా.. త్రిలింగ దర్శిని ప్యాకేజీని ప్రకటించారు. వీటితోపాటు శ్రీశైలం, కొండవీడు, అన్నవరం, కర్ణాటకలోని దేవనహల్లి తదితర ఆలయాలకు వేరుగా బస్సులు నడుపుతున్నారు. ఈ ప్యాకేజీలకు సంబంధించి ఆన్‌లైన్, ఆఫ్ లైన్‌లో వివరాలను అందుబాటులో ఉంచారుగత ఏడాది కార్తిక మాసంలో స్పెషల్ బస్సులు కిక్కిరిసిపోయాయి. రూ.86.44 లక్షల ఆదాయం వచ్చింది. 87 శాతం ఓఆర్ నమోదైంది. కిలోమీటరుకు రూ.58.72 జమ అయింది. కొవిడ్‌కు ముందు 2019లో వచ్చిన ఆదాయం కంటే ఇది ఎక్కువ. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ రద్దీ ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేస్తున్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**పామిడి- సూర్య వాస్తవం:** ఆదివారం రోజున గుంతకల్లు 7వ వార్డు టీడీపీ ఇంచార్జి కురుబ శివన్న సోదరుడు కుమారుడు వివాహనికి రామగౌని కుటుంబ సభ్యులు గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ మరియు గుంతకల్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమ విహాహ మహోత్సవం లో కేశప్ప, శివన్న, కురుబ శివప్ప, రంగా, సిమెంట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వం కార్యకర్తలకు ఓ వరం

## - కుటుంబానికి భరోసా ఉంటుందన్న మైనారిటీ టీడీపీ అధ్యక్షుడు మాలిక్



**పామిడి -సూర్య వాస్తవం :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబానికి భరోసా రూ.100 రుసుముతో సభ్యత్వ నమోదు చేసుకోవా లని, పామిడి పట్టణ టిడిపి మైనార్టీ అధ్యక్షుడు మాలిక్ ఆధ్వర్యంలో 16 వ వార్డు సభ్యత్వం నమోదు కార్యక్రమం పాల్గొని ప్రమాదవశాత్తు మరణించిన వారికీ బీమా సహాయం 2 లక్షల ఉండేదని ప్రస్తుతం 5 లక్షలకు పెంచారని మీ కుటుంబలకు భద్రత ఉంటుందని వెల్లడించారు. మరణించిన వారికి మట్టి ఖర్చులకోసం తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన పిల్లల కోసం ఉన్నత చదువులు అందిస్తుందని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు సభ్యత్వ నమోదును చేయించారు. ఈ కార్యక్రమం వన్నూర్ వలి, వార్డు సభ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్వామి మరణం పార్టీకి తీరని లోటు

## - నివాళులర్పించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**పామిడి రూరల్ - సూర్య వాస్తవం:** ఆదివారం రోజున గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం పాళ్యం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ సుమిత్రమ్మ భర్త గుర్రం నారాయణ స్వామి స్వర్గస్తులయ్యారని తెలుసుకున్న గుంత కల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు ఈశ్వర్,పాళ్యం గ్రామా నికి వెళ్లి నారాయణ స్వామి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. అనంతరం గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మంచి మనిషి నారాయణ స్వామి మరణం పార్టీ కి తీరని లోటని ఆయన స్థానాన్ని మండలంలో ఎవరు భర్తీ చేయలేరని అన్నారు వారి కుటుంబ సభ్యులకు మేము ఎప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ, నాయకులు ముసలి రెడ్డి, బొల్లు శ్రీనివాస్ రెడ్డి,సంజీవ్ కుమార్, ధనుంజయ మరియు టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నారాయణ స్వామీకి నివాళులు అర్పించారు.

# నవ వధూవరులను ఆశీర్వదించిన పరిటాల శ్రీరామ్



**ధర్మారం - సూర్య వాస్తవం:** ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ధర్మవరంలోని ఎన్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ధర్మవరం తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు అత్తర్ రహీమ్, దాదా పీర్ కుటుంబ వివాహ వేడుకకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు..

# చట్ట వ్యతిరేకంగా టపాసులు విక్రయించినా, నిల్వ ఉంచినా చర్యలు తప్పవు

- పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు బాణసంచా కాల్చాలి
- ఏ చిన్న ప్రమాదం జరిగినా వెంటనే డయల్ -100 లేదా సంబంధిత పోలీసులకు సమాచారమివ్వండి
- జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం :** జిల్లాలో చట్ట వ్యతిరేకంగా టపాసులు విక్రయించినా, నిల్వ ఉంచినా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. బాణసంచా విక్రయ లైసెన్స్ కల్గిన దుకాణదారులు మాత్రమే టపాసులు విక్రయించాలని... మిగితా ఎవరు అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దీపావళి పురస్కరించుకుని జిల్లాలో టపాసుల అక్రమ విక్రయాలు జరుగకుండా ఉండేందుకు... లైసెన్స్ కల్గిన దుకాణదారులు పాటించాల్సిన నియమ నిబంధనలు... ప్రజలు, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై ఆయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయన మాటల్లోనే... శాశ్వత %ండ% తాత్కాలిక లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలి. తాత్కాలిక లైసెన్సుదారులు ప్రభుత్వ యంత్రాంగం సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. నియమ నిబంధనలు పక్కాగా పాటించాలి. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి. ఆ పరిసరాల్లో ఏమి చేయాలో... ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి. 18 సంవత్సరాలలోపు పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదు.

దీపావళి పర్వదినం జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలి. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలి. పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు టపాసులు కాల్చాలి. ఇళ్లలోపల కాకుండా బయట ఖాళీ ప్రదేశాల్లో బాణసంచా కాల్చాలి. తారాజువ్వల్లాంటి టపాసులను గడ్డి వాములు, గుడిసెలు, పెట్రోలు బంకులు వద్ద కాల్చరాదు. విద్యుత్ తీగలు, చెట్ల కింద కాలిస్తే ప్రమాదం జరిగే వీలుంది. బాణసంచా కాల్చేటప్పుడు సింథటిక్ దుస్తులు కాకుండా తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి. సరదా కోసం చేతులతో పట్టుకుని టపాసులు కాల్చరాదు. బాణసంచాను దీపాలు, లాంతర్లు దగ్గర ఉంచరాదు. వంట గది కిటికీలు మూసేయాలి. అగ్గిపెట్టె, లైటర్ల దగ్గర టపాసులు ఉంచరాదు. పొడగాటి అగరబత్తులు, కొవ్వొత్తుల ద్వారానే కాల్చాలి. రెండు బకెట్ల నీటిని సిద్ధంగా ఉంచుకోవాలి. సగం కాలిన, ఆరిపోయిన టపాసులను తిరిగి కాల్చే ప్రయత్నం చేయరాదు. జిల్లాలో ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా... అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 100/112 లేదా సబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సీనియార్ టిడిపి నాయకుడుకు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ నివాళి



**పామిడి రూరల్ - సూర్య వాస్తవం :** పామిడి మండలం మాజీ ఎంపీపీ సుమిత్రమ్మ భర్త గుర్రం నారాయణ స్వామి మృతు దేహాన్ని వారి స్వగ్రామం పాళ్యం గ్రామం నందు రామగౌని కుటుంబ సభ్యులు గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ ఆయన తనయులు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ గౌడ్,యువ నాయకుడు ధర్మ తేజ్ గౌడ్, సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.జితేంద్ర గౌడ్ మాట్లాడుతు తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ నారాయణ స్వామి పార్టీకి ఎనలేని సేవలు అందిం చారని, ఆదివారం రోజున గుండెపోటుతో మరణిం చాడన్న వార్త కలిచివేసిందని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులుకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేశప్ప, లక్ష్మి నారాయణ రెడ్డి, జింకల రామకృష్ణ, వీర భద్రయ్య, శివ, దాదా, రంగా గుంతకల్లు, గుత్తి, పామిడి మండలం, పట్టణం టీడీపీ శ్రేణులు తదితరులు నివాళులర్పించారు..

# హిందువులంతా సంఘాటీతంగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలి



**పామిడి -సూర్య వాస్తవం :** హిందువులంతా సంఘాటీతంగా అన్ని హిందుకార్యక్రమాల్లో పాల్గొనాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భాగ్యనగర్ క్షేత్ర ధర్మ జాగరణ ప్రముఖ్ అమర లింగన్న పిలుపునిచ్చారు. పామిడి పట్టణం జూనియర్ కళాశాల ఆవరణంలో ఖండ ఆర్ ఎస్ ఎస్ స్వయం సేవకుల పథసంచలాన్ (రూట్ మార్చ్ )సందర్భంగా అయన ప్రసంగిస్తూ ప్రతి రోజు ఒక గంట సమయం కేటాయించి దేశ భవిష్యత్ కు ముందుండాలని కోరారు. అలయాలను దర్శించి కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. ఖండ సంఘ చాలక్ విశ్వ నాథ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం పట్టణం లో రూట్ మార్చ్ జరిపారు. ఆర్ ఎస్ఎస్ స్థాపించి 99సంవత్సరాలు పూర్తి చేసి వందోసంవత్సరం అడుగు పెట్టిన సంద ర్భంగా ఈ కార్యక్రమం చేశారు. అతి పెద్ద రూట్ మార్చ్ గ్రామంచరిత్రలో తొలిసారి జరిగింది.



# వివాహ వేడుకలో జిల్లా అధ్యక్షులు, మంత్రులు

**గుత్తి-సూర్య వాస్తవం :** అనంతపురం పట్టణంలో ఉన్న ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి కుమారుడు వివాహానికి హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ, అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## - సిపిఎం ఆధ్వర్యంలో మండల మహాసభ



**పామిడి -సూర్య వాస్తవం :** ఆదివారం రోజున అంబేద్కర్ భవనం నందు సిపిఎం సీనియర్ నాయకుడు అనిమిరెడ్డి అధ్యక్షతన మండల మహాసభ నిర్వహించారు. ఈ మండల మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసులు, సిఐటియు నాయకులు రాము హాజరయ్యారు. మొదటగా సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. పామిడి గ్రామం నందు ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. కాగా మండల మహాసభలో కార్యదర్శి నివేదిక మల్లేష్ ప్రవేశపెట్టారు. అనంతరం నూతన పామిడి మండల సిపిఎం పార్టీ కార్యదర్శిగా మల్లేష్ ను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి తనకు మరొకసారి కార్యదర్శిగా అవకాశం ఇచ్చినందుకు మండల,జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా శంకర్, ముత్యాలు, సబేరా, ఆనంద్, లాజర్, బి.ఆనంద్ ను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజు, నాగరాజు, బాబా ఫక్రుద్దీన్, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జలదుర్గాదేవి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణంలోని కంసల పేటలోవెలసిన శ్రీజలదుర్గాదేవి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాధుశెట్టిసంఘం ఆధ్వర్యంలోఆదివారం ఆలయంలో సమావేశం ఏర్పాటు చేసినూతన కమిటీనిఎంపిక చేశారు శ్రీజలదుర్గాదేవి ఆలయ నూతన కమిటీ ప్రెసిడెంట్ గా టి. మునిరాజ్.వైస్ ప్రెసిడెంట్ బి.ఏ. సోమశేఖర్ సెక్రటరీ జి.సునీల్ కుమార్ జాయింట్ సెక్రెటరీ భాగ్యమ్మ.ట్రెజరర్ రమేష్ బాబు కార్యవర్గ సభ్యులను ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు.



వేదమంత్రాలతో శ్రీ జలదుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం గావించారు అనంతరం సాదు చెట్టి సంఘం సభ్యులు ఆలయ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలోసాదుశెట్టి సంఘం సభ్యులు జేఈ వెంకటస్వామి కుల్లాయప్ప శ్రీధర్ వేణు రమేష్.వెంకటేష్ తోపాటుసాదుశెట్టి సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే ముస్లిం మైనారటిల రక్షణ

**- ఉర్దూను రెండవ అధికారిక బాషగా చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే**

**- రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి**







**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** తెలుగుదేశం పాలనలోనే ముస్లిం మైనారటిలకు రక్షణ అని, ఉర్దూను రెండవ అధికారిక భాషగా చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కే దక్కిందని ఆంధ్రప్రదేశ్ మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. అలాగే మీ అందరి సహకారంతో నంద్యాలలో ఉర్దూ కేంద్రియ విద్యా లయం కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఆదివారం నంద్యాల పట్టణంలోని నేషనల్ పిజి కళాశాల ఆవరణలో ఆల్ మైనారటీ ఎంప్లాయిస్ వెల్ ఫేర్ అసోసియేషన్ ( ఆల్ మేవా ) వ్యవస్థాపకులు సయ్యద్ ఉసెన్ అధ్యక్షతన జిల్లా వార్షిక మహాసభ జరిగింది. ఈ మహాసభకు రాష్ట్ర ముస్లిం మైనారటి సంక్షేమ శాఖ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో ముస్లిం మైనారటిలకు రక్షణ కరువైందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వ పాలనలో ముస్లింలకు రక్షణ ఉంటుందన్నారు. మైనార్టీలకు ఏ సమస్య వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . గత టిడిపి పాలనలో ఎన్నో మసీదులకు , ఈర్గాలకు మైనార్టీ శాఖ నుంచి ఎన్నో నిధులు కేటాయించి వాటి అభివృద్ధిని చేశామన్నారు . ఇప్పుడు కూడా ఆ అల్లా దయతో మైనార్టీ శాఖ నంద్యాలకు రావడం చాలా సంతోషమని మైనార్టీ సమస్యలు ఏవి ఉన్న కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కర్నూలులో ఉర్దూ యూని వర్సిటీ ఏర్పాటు చేసింది చంద్ర బాబు పాలనలోనే అని వాటిని పూర్తిగా జగన్ గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఉర్దూ స్కూల్లు, కళాశాలను పట్టించు కోలేదని ఆమె విమర్శించారు. ఉర్దూ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తానని, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కొన సాగించాలని ఎంపీ విన్నవించారు. ముస్లిం ఉద్యోగులకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని, నంద్యాల ఎమ్మెల్యే, రాష్ట్ర ముస్లిం మైనారటి సంక్షేమ శాఖ మంత్రి గా ఎన్ ఎం డి ఫరూక్ ఉండడం అదృష్టం అన్నారు. మా నాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎప్పుడు చెప్పేవారని, భారతదేశం లౌకిక దేశం అని, అన్ని మతాలను గౌరవించినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని చెప్పారాని గుర్తు చేసుకున్నారు.నేను హిందువు అయినా ఇతర మతాలను గౌరవించడం తాను నేర్చుకున్న విద్య అని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేరా రాష్ట్ర సలహాదారుడు అబు లైజ్, జిల్లా గౌరవాద్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలపై అవగాహన

**- రైతన్నలకు వరప్రదాయని సేంద్రియ ఎరువులు**





**తాడిపత్రి - సూర్య వాస్తవం :** సేంద్రియ ఎరువులు తద్వారా వాటి ప్రయోజనాలపై రైతన్నలకు అవగాహన సదస్సును వినూత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్. పి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం జిల్లా తాడిపత్రి మండల పరిధిలోని కొండేపల్లి గ్రామంలో వినూత్న ఆగ్రోటిక్ మార్కెటింగ్ డెవలప్మెంట్ అధికారి బిల్లా రాజేష్ యాదవ్, ఎండిఓ, ఏ ఎస్ ఎం. చిన్న కేశవ ఎస్ ఓ .ఉదయ్ కుమార్ రెడ్డి, ఎఫ్ ఏ కిరణ్ లు రైతన్నలకు అవగాహన సదస్సును కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సులో వారు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం రకాలు ప్రయోజనాలు ప్రాముఖ్యతపై అలాగే పలు మిశ్రమ పంటలు సాగు చేయుట సేంద్రీయ వ్యవసాయంలో మిశ్రమ పంట విధానం ,పద్ధతులు, సేంద్రియ ఎరువులు వాడటం వల్ల కలుగు లాభాల గురించి వారు వివరించారు. సాంప్రదాయ వ్యవసాయంతో పోలిస్తే సేంద్రియ వ్యవసాయం తక్కువ పురుగుమందులను ఉపయోగిస్తుందన్నారు. నేల కోతను తగ్గిస్తుంది భూగర్భ జలాలు మరియు ఉపరితల నీటిలో నైట్రేట్ లీచ్ ను తగ్గిస్తుందన్నారు. ఈ ప్రయోజనాలను రైతన్నలు పాటిస్తే పంటల అధికదిగుబడులు సాధించవచ్చున్నారు.

వినూత్న ఆగ్రోటిక్ ఎల్ ఎల్ పి సంస్థ రైతు సోదరులకు గత 14 సంవత్సరాలుగా నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాధించేలా కృషి చేస్తున్నారని తెలిపారు మా యొక్క ఉత్పత్తులైన సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతు మిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ , అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి చెప్పాలి

**- చెడు నడత గలవారికి కౌన్సెలింగ్**

**- ప్రజాశాంతికి భంగం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు**



**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు శాంతిభద్రతల పరిరక్షణ, నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నేడు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులను (రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు) సంబంధిత పోలీసు అధికారులు స్టేషనుకు పిలిచి, సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. వారు ప్రస్తుతం జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. నిరంతరం మీ కదలికలపై నిఘా ఉంచడం జరుగుతుందని పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హిస్టరీ షీట్లు కలిగిన వారిని సంబంధిత పోలీసు అధికారులు హెచ్చరించారు.

# నూతన నవ దంపతులను ఆశీర్వదించిన రామగౌని కుటుంబం

**పామిడి- సూర్య వాస్తవం :** ఆదివారం రోజున అరుణ ప్లాజా హెూటల్ యజమాని పగడాల దీన్ దయల్ సోదరుడుని కూతురు వివాహనికి రామగౌని కుటుంబ సభ్యులు గుంతకల్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ గౌడ్ ఆయన సతీమణి మరియు అనిల్ గౌడ్ పట్టణంలోని బలిజ కళ్యాణ మండపం నందు ముఖ్య అతిథులుగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ విహాహమ్మహెూత్సవం లో ముక్కన్న రామాంజనేయులు, కురుబ చంద్ర శేఖర్, మన్ను ఖాన్,అతిక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు..






# లేపాక్షి ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరణ

**రాప్తాడు-సూర్య వాస్తవం:** ఉమ్మడి అనంతపురం జిల్లా యువకులు వడ్డీ సుధాకర్ జి.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో లేపాక్షి ఫౌండేషన్ ఆవిష్కరణ ఉత్సవం అట్టహాసంగా విజయవాడలోని విజయవాడ బుక్ ఫెస్టివల్స్ సొసైటీ నందు నిర్వహించామని జి.అశోక్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జానపద కళల తొలి అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ హాజరయ్యారు.ముందుగా లేపాక్షి ఫౌండేషన్ సంస్థను ఆవిష్కరించారు.పొట్లూరి హరికృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అనేక కార్యక్రమాలు చేస్తూ, సమాజహితం కోసం పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిన్నారి అనిల్ కుమార్,డి. శ్రీనివాసులు గోళ్ల నారాయణరావు,మద్దుల విజయలక్ష్మి, కవులు రచయితలు సాహితీ మిత్రులు పాల్గొన్నారు.

# గంగాధర్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించిన తులసి రెడ్డి



**వీరపునాయునిపల్లి -సూర్య వాస్తవం:** వీరపునాయుని పల్లి మండలం, మొయిల్ల చెరువు గ్రామానికి చెందిన తండ్రీ కొడుకులు కందుల రమణా రెడ్డి,కందుల గంగాధర్ రెడ్డి మోటర్ బైకులో పోతుండగా వేంపల్లి - గండి క్షేత్రం మధ్య ఇసుక ట్రాక్టర్ ఢీకొని గంగాధర్ రెడ్డి మరణించగా,రామకృష్ణా రెడ్డికి ఎముకలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి.ఈ విషయం తెలిసి కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి.అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,అయిచర్ రమణ తదితరులు వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పోయి చూసారు.మృతుని భార్యను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.డాక్టర్లతో, పోలీస్ అధికారులతో మాట్లాడి నారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకావాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# లయన్స్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి




**నంద్యాల- సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాలలో ఆదివారం స్థానిక జె వి సి ఫంక్షన్ హాల్ లో నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్‌ల ప్రాంతీయ సమావేశం, సేవా కార్యక్రమాలపై కార్య శాల నిర్వహించారు. లయన్స్ సేవా సంస్థ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రాంతీయ చైర్మన్ డాక్టర్ రాహుల్, ఐ ఎం ఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతు లయన్స్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని, సేవా తత్పరత కల వ్యక్తులను గుర్తించి లయన్స్ సేవా సంస్థ లో సభ్యులు గా చేర్పించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని కోరారు. నంద్యాల, బెతెంచర్ల, డోన్ లయన్స్ క్లబ్ నాయకులు, సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో సేవా తత్పరత గురించి డాక్టర్ గెలివి సహదేవుడు, నాయకత్వ లక్షణాల గురించి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ సేవా సంస్థ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి డాక్టర్ రాహుల్, సేవా కార్యక్రమాల నివేదిక సమర్పించే విధానం గురించి రవి ప్రకాష్, అంతర్జాతీయ లయన్స్ ఫౌండేషన్ కార్యక్రమాల పై భవనాశి నాగ మహేష్, నూతన సభ్యత్వం పెంచడానికి చేపట్టాల్సిన చర్యలపై పెసల శ్రీకాంత్ ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగ రాజు, బేతంచర్ల అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ రెడ్డి,రాఘువేంద్ర రాజు, కోశాధికారి మనోహర్ రెడ్డి , నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న వ్యాపారస్తుల ప్రయోజనాలు సానుకూల దృక్పథంతో పరిశీలిస్తాం

**- మంత్రి ఫరూక్**



**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాలలో చిరు వ్యాపారస్తులు, వీధి వ్యాపారస్తుల సమస్యలు సానుకూల దృక్పథంతో పరిశీలించి వారి జీవనోపాధి దెబ్బతినకుండా ప్రయోజనాలు కాపాడుతామని మంత్రి ఫరూక్ అన్నారు. నంద్యాల చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్‌ను కలిసి కేంద్ర వీధి వ్యాపారస్తుల జీవనోపాధి రక్షణ చట్టం 2014 ( స్ట్రీట్ వెండర్స్ ప్రొటెక్షన్ ఆఫ్ లైవ్లీ హుడ్ అండ్ రేగ్యులేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండింగ్ యాక్ట్ 2014) ప్రతిని అందజేసి చిన్న వ్యాపారస్తులు, వీధి వ్యాపారస్తుల ప్రయోజనాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ చట్ట పరిధిలో టౌన్ వెండిగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి ఫరూక్ స్పందిస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో చిరు,వీధి వ్యాపారస్తుల జీవనోపాధి దెబ్బతినకుండా వారి ప్రయోజనాలను కాపాడడానికి సానుకూల దృక్పథంతో సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా చిన్న, వీధి వ్యాపారస్తులు కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా తమ వ్యాపారాలు నిర్వహించుకోవాల్సిన బాధ్యత వారి మీద ఉందన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రికి చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం తరపున డాక్టర్ రవి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించాలానే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల బొమ్మల సత్రం ఆర్ట్స్ కాలేజ్ నందు నవంబర్ 1వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహించ బోయే జాబ్ మేళా గోడపత్రికను రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతులా మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నిరుద్యోగ యువతి యువకులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం పొంది తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, డిస్ట్రిక్ట్ స్కిల్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ మస్తాన్వలి, 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతీ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్, చాబోలు ఇలియాస్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన డోన్ ఎమ్మెల్యే



**డోన్– సూర్య వాస్తవం :** నంద్యాల జిల్లా డోన్ మండలంలోని తిరునాంపల్లి గ్రామ సర్పంచ్ గిడ్డారెడ్డి పిలుపుమేరకు కుమారుని వివాహమునాకు కర్నూలులోని ఎం ఆర్ సి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహమునకు హాజరైన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి సబితమ్మను కలిసిన టీడీపీ నాయకులు



**డోన్ –సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడును అనంతపురం జిల్లా పార్టీ ఆఫీసులో కలవడం జరిగింది అలాగే పెనుగొండ టిడిపి ఆఫీసు నందు రాష్ట్ర చేనేత కార్మిక శాఖ మంత్రి సబితమ్మకు పుష్పగుచ్ఛమిచ్చి మర్యాదపూర్వకంగా కలసిన వై నాగేశ్వరరావు యాదవ్, తెలుగుదేశం పార్టీ బీసీ యాదవ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ సల్కవరం శ్రీనివాసులు, మురళీ మనోహర్ ( అడ్వకేట్) శేఖర్, ధనుంజయ సీనియర్ జర్నలిస్టు శేషన్న, మరియుటీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంత్రి జనార్ధన్ రెడ్డిని కలిసిన ఏపిఎస్ఎస్ డిసిఎల్ చైర్మన్



**డోన్ –సూర్య వాస్తవం:** హైదరాబాద్‌లో ఆదివారం రోజున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు బి.సి.జనార్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే. సుబ్బారెడ్డి.

# నవ వధూవరులను ఆశీర్వదించిన మురళీధర్ రెడ్డి



**పత్తికొండ – సూర్య వాస్తవం:** గుంతకల్ ఆర్.సి.యం ఫంక్షన్ హాల్ లో ఆదివారం నాడు జరిగిన కర్నూలు జిల్లా వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షులు టిఎండి హుస్సేన్ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పోచిమి రెడ్డి మురళీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# టిడిపి సభ్యత్వ నమోదుపై అవగాహన



**హిందూపురం – సూర్య వాస్తవం:** హిందూపురం పార్లమెంటు సభ్యుల కార్యాలయంలో ఆదివారం హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం జరిగింది. నూతన సభ్యత్వ విధానంలో రూ 100 చెల్లించి సభ్యత్వం చేసుకున్న వారికి ప్రమాద బీమా రూ.5లక్షల వర్తిస్తుందన్నారు. గతంలో ఉన్న బీమా పరిహారాన్ని రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు పెంచడం జరిగిందని హిందూపురం పార్లమెంట్ సభ్యులు తెలిపారు

# సభ్యత్వ నమోదులో మొదటి స్థానం రావాలి





**డోన్ –సూర్య వాస్తవం:**

కర్నూలు పార్లమెంట్ ఐటీడీపీ శిక్షణ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మొదటి స్థానంలో రావాలని కోరిన వై నాగేశ్వరరావు యాదవ్ తెలుగుదేశం పార్టీ బీసీ యాదవ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కర్నూల్ పట్టణం నందు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఐటిడిపి అధ్యక్షతన సభ్యత నమోదు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మహిళా అధ్యక్షురాలు ముంతాజ్ బేగం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపి నియోజక వర్గాలు ఎన్ని సభ్యత్వలు నమోదు చేయడం జరిగిందో నియోజవర్గాలు వారిగా వివరణ తీసుకోవడం జరిగింది. సభ్యత్వ నమోదు చేసుకోవడం ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా, అంతిమ క్రియలకు 10,000 అందించడం జరుగుతుంది. చనిపోయిన కార్యకర్త పిల్లలకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఉచిత విద్య, పార్టీ కార్యకర్త కుటుంబానికి విద్యా, వైద్యం, ఉపాధి కొరకు పార్టీ సంక్షేమ విభాగం అన్నివేళల పనిచేస్తుంది. విదేశీ విద్య ద్వారా 180 మంది విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహ కారాలు అందించడం జరు గుతుంది. పార్టీ స్కిల్ డెవలప్మెంట్ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా 2437 మందికి వివిధ సంస్థలలో ఉద్యోగ ఉపాధి కల్పిం చడం జరిగిందని తెలియ జేస్తూ, మరెన్నో అవకాశాలు తెలుగు దేశం పార్టీ మున్ముందు కల్పి స్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ర్యంలో ఐటిడిపి అధ్యక్షతన సభ్యత నమోదు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు , మహిళా అధ్యక్షురాలు ముంతాజ్ బేగం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపి నియోజక వర్గాలు ఎన్ని సభ్యత్వలు నమోదు చేయడం జరిగిందో నియోజవర్గాలు వారిగా వివరణ తీసుకోవడం జరిగింది. సభ్యత్వ నమోదు చేసుకోవడం ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా, అంతిమ క్రియలకు 10,000 అందించడం జరుగుతుంది.

చనిపోయిన కార్యకర్త పిల్లలకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఉచిత విద్య, పార్టీ కార్యకర్త కుటుంబానికి విద్యా, వైద్యం, ఉపాధి కొరకు పార్టీ సంక్షేమ విభాగం అన్నివేళల పనిచేస్తుంది. విదేశీ విద్య ద్వారా 180 మంది విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది. పార్టీ స్కిల్ డెవలప్మెంట్ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా 2437 మందికి వివిధ సంస్థలలో ఉద్యోగ ఉపాధి కల్పించడం జరిగిందని తెలియజేస్తూ, మరెన్నో అవకాశాలు తెలుగుదేశం పార్టీ మును ముందు కల్పిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఏపీలో సోషల్ మీడియా వార్...

**నెల్లూరు–సూర్య వాస్తవం:**

ఏపీలో సోషల్ మీడియా వార్ పీక్ లెవల్‌లో కొనసాగుతోంది. అటు టీడీపీ..ఇటు వైసీపీ వరుస పెట్టి.. పోటాపోటీ పోస్టర్లు, ట్వీట్లతో బ్లాస్టింగ్ న్యూస్ అంటూ ఉత్కంఠ రేపుతున్నాయి. వైసీపీ టీమ్ చంద్రబాబు, లోకేశ్‌ను టార్గెట్ చేస్తే టీడీపీ సోషల్ మీడియా..జగన్‌ను, ఆయన కోటరీని రౌండప్ చేస్తోంది. దీంతో పోటాపోటీ పోస్టులు, ట్వీట్లతో సోషల్ మీడియా హోరెత్తిపోతోంది.ఎన్నికలు అయిపోయాయి. టీడీపీ పవర్‌లోకి వచ్చి ఐదు నెలలు కావొస్తోంది. మళ్లీ ఎన్నికలు జరగడానికి ఇంకో నాలుగేళ్లు అయితే పడుతుంది. కానీ ఏపీలో మాత్రం రేపే ఎన్నికలు ఉన్నాయన్నట్లుగా టీడీపీ వర్సెస్ వైసీపీ సోషల్ మీడియా వార్ హీటెక్కుతోంది. పవర్‌లో ఉన్న టీడీపీ..అపోజిషన్‌లో ఉన్న వైసీపీ ఎవరూ తగ్గడం లేదు. అధినేత జోలికి వస్తే చాలు ఇచ్చి పడేస్తున్నారు. ఏ చిన్న ఇష్యూ దొరికినా దాన్ని హైలెట్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా రచ్చ రచ్చ చేస్తున్నారు రెండు పార్టీల సోషల్ మీడియా కార్యకర్తలు. నేతలు కూడా ఎక్స్, ఫేస్‌బుక్ వేదికగానే తమ రియాక్షన్ ఏంటో తెలియజేస్తున్నారు.ఎన్నికలకు ముందే ఏపీలో సోషల్ మీడియా వార్ ఓ లెవల్‌లో జరిగింది. వివేకా హత్యను ప్రస్తావిస్తూ జగన్‌ను, అవినాశ్‌ను కార్నర్ చేస్తూ వరుస పోస్టలతో హోరెత్తించింది టీడీపీ సోషల్ మీడియా టీమ్. ఇక పవర్‌లోకి వచ్చాక జగన్‌ను మరింత ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తోంది. లేటెస్ట్‌గా టీడీపీ, వైసీపీ సోషల్ మీడియా టీమ్‌లు పెట్టిన పోస్టర్లు ఉత్కంఠ రేపాయి. అక్టోబర్ 24న మధ్యాహ్నం 12 గంటలకు ఏపీలో ఏం జరగబోతోంది.?



అధికార, ప్రతిపక్షాలు ఏం చెప్పబోతున్నాయన్నట్లుగా ఎక్స్ వార్‌తో హీట్ క్రియేట్ చేశారు. ఏదో బిగ్ బ్లాస్టింగ్ న్యూస్ రాబోతుందన్న టెన్షన్ సృష్టించారు. టీడీపీ వాళ్లకు సంబంధించిన కుంభకోణం అంటూ వైసీపీ.. జగన్ ఫ్యామిలీ రచ్చ అంటూ టీడీపీ కౌంటర్ ఇచ్చుకున్నాయి.వైసీపీ హయాంలో తాడేపల్లిలోని జగన్ క్యాంప్ ఆఫీస్‌లో ఎగ్ పఫ్‌లకే మూడున్నర కోట్లు ఖర్చు పెట్టారంటూ టీడీపీ.. మొన్నటివరకు కార్నర్ చేసింది. ఆ తర్వాత తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో ఫర్నీచర్‌పై కొన్నాళ్లు వార్ నడిచింది. వరద రాజకీయం, సాయంపై కూడా సోషల్ మీడియా వేదికగానే రచ్చ కొనసాగింది. ఇలా ఇష్యూ ఏదైనా ప్రతీ చిన్నదానికి ట్విట్టర్‌లో పోస్టులతో రాజకీయ మంటలు మండుతూనే ఉన్నాయి. సోషల్ మీడియాలో అధికార, విపక్షాల మధ్య విమర్శలు పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఒకరిపై ఒకరు పెట్టుకునే పోస్టులకు హద్దులు కూడా ఉండటం లేదు.వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్‌స్టా గ్రామ్, ట్విట్టర్ ఇలా సోషల్ మీడియాతోనే ప్రజల మెప్పు పొందే ప్లాన్ చేస్తున్నాయి. రాజకీయ పార్టీలకు అనుబంధ విభాగాలు ఉండటం కామన్. అయితే సోషల్ మీడియా వింగ్ అంటూ ప్రత్యేక విభాగాన్ని పెట్టుకుంటున్నాయి పార్టీలు. ఆ టీమ్‌లతోనే ప్రత్యర్థి పార్టీల ఎత్తులకు పైఎత్తులు వేయడం, విమర్శలను తిప్పికొట్టడంతో పాటు తాము చేసే పనులను సమర్థించుకుంటూ వార్తలను పోస్ట్ చేస్తుంటారు. ప్రతి పార్టీ ఇదే పద్ధతిని ఫాలో అవుతోంది. దీంతో ఏది అసలు, ఏది ఫేక్ వార్తనో తెలియని పరిస్థితి ఉంది. ఏదైనా సోషల్ మీడియా సెంట్రిక్‌గా విమర్శలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది.రాజకీయం అంటేనే సోషల్ మీడియా వార్‌గా మారిపోయింది. అబద్ధపు ప్రచారాలు, ఖండనలు.. ఒకటేంటి.. ఏది అసలో? ఏది నకిలీయో తెలియనంతగా పార్టీలు పోస్టులు పెడుతుంటాయి. రాజకీయం నుంచి సోషల్ మీడియాను వేరుచేసి చూడలేని పరిస్థితి వచ్చేసింది. ఒకరకంగా సోషల్ మీడియానే రాజకీయాన్ని నడిపిస్తోందని చెప్పొచ్చు. ఇందులో పైచేయిగా సాధించడానికి ఏపీలోని టీడీపీ, వైసీపీ హోరాహోరీగా పోస్టులు పెడుతున్నాయి. గత ఎన్నికల్లో టీడీపీ గెలుపులో ఆ పార్టీ సోషల్ మీడియా కీరోల్ ప్లే చేసింది. దాంతో అధికార పక్షాన్ని ఢీకొట్టేందుకు వైసీపీ తన సోషల్ మీడియాను ఇంకా యాక్టివేట్ చేసింది. ఈ రెండు పార్టీలకు అధికారం దక్కాలన్నా.. చేజారాలన్నా సోషల్ మీడియానే ప్రధాన పాత్ర పోషించే పరిస్థితి వచ్చేసింది.

# ఇంకా అందని వరదల పరిహారం

## – సిఎంఓను తప్పు దోవ పట్టిస్తున్న అధికారులు?

**విజయవాడ – సూర్య వాస్తవం:** విజయవాడలో బుడమేరు వరద పరిహారం అందక బాధితుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇప్పటికీ వేలాదిమందికి పరిహారం అందకపోవడంతో నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మరోవైపు అందరికి పరిహారం చెల్లించేసినట్టు కొందరు ఐఏఎస్ అధికారులు సిఎంఓను మభ్యపెట్టడమే సమస్యకు కారణంగా కనిపిస్తోంది.అధికారుల నిర్లక్ష్యం బుడమేరు వరద బాధితుల పాలిట శాపంగా మారింది. ఆగస్టు 30, 31 తేదీల్లో కురిసిన ఆకస్మిక వర్షాలతో విజయవాడ నగరంలోని 32 డివిజన్లు వరద ముంపుకు గురయ్యాయి. సెప్టెంబర్ 1వ తేదీ తెల్లవారు జామున బుడమేరు కట్టలకు గండి పడటంతో నగరాన్ని వరద ముంచెత్తింది. వరదను అంచనా వేయడం నుంచి బాధితులకు పరిహారం అందించడం వరకు ఎన్టీఆర్ జిల్లా అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉంది. వరదలు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా సర్వం కోల్పోయిన బాధితులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.వరద ముంపుకు గురైన బాధితులకు ఉదారంగా సాయం చేయాలని ఏపీ సీఎం ఆదేశించినా దానిని అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం విఫలమైంది. ముఖ్యమంత్రి వద్ద మంచి మార్కులు కొట్టేసే క్రమంలో కొందరు అధికారుల నిర్వాకంతో వరద నష్టం లెక్కింపులోనే గందరగోళం జరిగింది. వరద ముంపు పూర్తిగా తగ్గకుండానే ఎన్యూమరేషన్ చేపట్టడంతో పెద్ద సంఖ్యలో బాధితుల పేర్లు జాబితాల్లో చేరలేదు.ఆ తర్వాత బాధితుల పేర్లను చేర్చడంలో సచివాలయాల నుంచి తాసీల్దార్ల వరకు ఉదాసీనంగా వ్యవహరించారు. మొదటి, రెండో అంతస్తుల్లో ఉన్న వారికి కూడా పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించినా ఇప్పటి వరకు వారికి పరిహారం దక్కలేదు. పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు విసిగిపోయారు.విజయవాడ నగరాన్ని ముంచెత్తిన వరదలో బాధితులకు గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్యమంత్రి పరిహారం ప్రకటించారు. బాధితుల్లో చాలామంది సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగలడంతో వారిని ఆదుకునేలా పరిహారం ప్రకటించారు. అయితే బాధితులను గుర్తించడంలో మాత్రం రెవిన్యూ యంత్రాంగం దారుణంగా విఫలమైంది. వరద నష్టాన్ని అంచనా వేయడంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి రప్పించిన 1700 బృందాలు హడావుడిగా, మొక్కుబడిగా సర్వే చేయడంతోనే ఈ సమస్య తలెత్తింది. సచివాలయాల స్థాయిలోనే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వారికి జాబితాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో ఇప్పటికీ పరిహారం దక్కలేదు.విజయవాడ నగరంలోని రెండు ఎమ్మార్వో కార్యాలయాల పరిధిలో వేల సంఖ్యలో బాధితులకు ఇప్పటికీ పరిహారం దక్కలేదు. దీనిపై గత కొన్ని రోజులుగా సీపీఎం ఆందోళన నిర్వహిస్తోంది. బాధితులకు సరైన సమాచారం ఇవ్వకపోవడం, పరిహారం చెల్లింపులో అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పు పడుతూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. వరద నష్టంపై సమగ్ర సర్వే చేపట్టాలని డిమాండ్ చేస్తోంది. తాజాగా విజయవాడ భవానీపురంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని బాధితులు ముట్టడించారు.మరోవైపు వరద పరిహారం చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ఐఏఎస్ అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో ఏమి జరుగుతుందో గుర్తించే ప్రయత్నాలు కూడా చేయకుండా రాజకీయ ప్రేరేపిత ఉద్యమాలుగా నివేదికలు ఇస్తున్నారు. అంతిమంగా అది ప్రభుత్వ వైఫల్యంగా మారింది. విజయవాడ వరద బాధితులకు సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు రివ్యూలో అందరికి పరిహారం అందినట్టు ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, వీఎంసి కమిషనర్ పేర్కొన్నారు.వరదలు తగ్గిన 15 రోజుల్లో 4,19,528 మందికి ప్రభుత్వం పరిహారం అందించామని, ఇప్పటి వరకు మొత్తం రూ.618 కోట్ల పరిహారం నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేశామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ముందుగా రూ.602 కోట్లు బదిలీ చేశామని...తరువాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించి దాదాపు 9 వేల మందికి మరో రూ.16 కోట్లు చెల్లించామని అధికారులు తెలిపారు. తరువాత కూడా చాలా మంది పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నారని..వాటిని కూడా పరిగణలోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. మళ్లీ కొత్తగా 2,954 దరఖాస్తులు రాగా....పరిశీలనలో 1,646 దరఖాస్తులు అర్హత కలిగినవిగా గుర్తించామని.....మిగిలిన వాటిలో 1052 దరఖాస్తులు అర్హత లేనివిగా తేల్చామని చెప్పారు.పరిహారం కోసం వచ్చే ప్రతి దరఖాస్తు పరిశీలించాలని అర్హులు ఉంటే తప్పకుండా సాయం అందేలా చూడాలని అధికారులను సిఎం ఆదేశించారు. సచివాలయాల్లో లబ్ధిదారుల వివరాలు పూర్తిగా ప్రదర్శించాలని సిఎం సూచించారు. ఒకవేళ ఎవరైనా పరిహారం పొందడానికి అనర్హులు అయితే...ఆ విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజెప్పాలని ఆదేశించారు. మొత్తం 2954 దరఖాస్తుదారుల వివరాలను సచివాలయంలో, వెబ్ సైట్ లో ఉంచాలని సిఎం ఆదేశించారు. వీరితో పాటు మొదటి ఫేజ్ లోపరిహారం పొందిన 4,19,528 మంది పేర్లు కూడా ఆయా సచివాలయాల్లో ప్రదర్శించాలని సిఎం సూచించారు. గత నెలన్నరగా లబ్దిదారుల వివరాలను అందుబాటులో ఉంచాలని సిఎం స్వయంగా ఆదేశించినా 179 సచివాలయాల్లో ఎక్కడా అది ఆచరణలోకి రాలేదు.

## ప్రతిభకు పట్టం

**- ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి**



**మైదుకూరు – సూర్య వాస్తవం:** రంగస్థల నటునిగా, లఘు చిత్ర దర్శకునిగా ప్రతిభను చాటి నటీనటులను, దర్శకులను, కెమెరామెన్లను, గాయకులను,కళారంగానికి పరిచయం చేసిన ఏవీఎస్ రాజుకు నటకళాతపస్వి పురస్కారాన్ని ఇచ్చి ప్రతిభకు పట్టం కట్టారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం కడపలో పెన్షనర్స్ కార్యాలయంలో మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం, శ్రీ భాగ్యరత్న ఫౌండేషన్ వారు ఏవీఎస్ రాజు గారికి నటకళా తపస్వి పురస్కారం ప్రదానం చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ 1987 నుండి లఘు చిత్ర దర్శకునిగా రాజు ఆడపిల్లంటే అంత అసహనమేల, ఒంటిమిట్ట రాములోరి చరిత్ర మొదలైన 100కు పైగా లఘు చిత్రాలు నిర్మించారన్నారు. సభాధ్యక్షులు, మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు, విద్వాన్ డాక్టర్ గానుగ పెంట హనుమంతరావు మాట్లాడుతూ రాజుగారు గూడూరు సావిత్రి, ఈమని శివనాగిరెడ్డి, కమ్ము సోదరులు, బుర్ర సుబ్రహ్మణ్య శాస్త్రి మొదలైన ఉద్దండుల సరసన నటించడం నిజంగా అభినందనీయమన్నారు. రాష్ట్ర అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ రాజు రంగస్థలం నటుడిగా కాకుండా సినిమాల్లో కూడా నటించడం గర్వించదగిన అంశమని ఆయన జీవితం భావితరాల వారికి ఆదర్శం అని అన్నారు.కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి రాజు గారి పై నవరత్నాలు అనే పేరుతో పద్యాలు రాసి ఆలపించారు. పసుపులేటి గోపీనాథ్, యూపీ రాయుడు, యడవల్లి భాస్కర్ వర్మ లు రాజు కళావైభవాన్ని కొనియాడారు. సంస్థ వారు రాజును శాలువా, పూలమాల, ప్రశంసా పత్రం, సర్టిఫికెట్, పదివేల రూపాయలు నగదు బహుమతితో ఘనంగా సత్కరించారు, రాజుగారు తన స్పందనలో సంస్థ వారికి కృతజ్ఞతలు చెప్పారు. స్వరూపారాణి సభ నిర్వహించారు. కార్యక్రమంలో సాహితీ మిత్రులు, కళాకారులు పాల్గొన్నారు.

## మంచి విలువలతో కూడిన స్వచ్ఛంద సేవా సంస్థ



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** మానవతా మంచి విలువలతో కూడిన స్వచ్ఛంద సేవా సంస్థ మానవతా అధ్యక్షుడు డాక్టర్ షఫీ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లిలో మానవతా నెలసరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు షఫీ నాయక్ మాట్లాడుతూ మానవతా మంచి విలువలతో కూడిన స్వచ్ఛంద సేవా సంస్థ అని సంస్థకు మానవత సభ్యత్వం విరివిగా చేసి సంస్థకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని ఈ నెల 30 న సభ్యత్వం అందరు అందజేయాలని తెలియజేశారు. చైర్మన్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నవంబర్ నెలలో 10 వ తేదీ లోపల లక్కిరెడ్డిపల్లి మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. అలాగే కేంద్ర కమిటీ సభ్యుడు వై ప్రసాద్ యాదవ్ గారు మాట్లాడుతూ నవంబర్ 17 తేదీన మెగా ఉచిత వైద్య శిబిరము ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు ఆరె. శివయ్య, మండల అధ్యక్షుడు కోశాధికారి పి.రవిశంకర్, రక్తదాత పకీరయ్య, గంగయ్య గురుస్వామి, డైరెక్టర్ రమణారావు, మానవతా సభ్యులు విశ్వనాథ్, సాయి చరణ్, పి.వేణు, రెడ్డయ్య, జయన్న పాల్గొన్నారు.

## పొర్లు దండాలతో తీర్చుకున్న మొక్కుబడి



**లక్కిరెడ్డిపల్లె – సూర్య వాస్తవం:** మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి ఎమ్మెల్యేగా గెలిస్తే లక్కిరెడ్డిపల్లి మండలంలోని చౌటపల్లి నుంచి గంగమ్మ గుడి వరకు పొర్లు దండాలతో గంగమ్మ చెంతకు వస్తానని గతంలో మొక్కుకోవడం జరిగిందని సోడి వెంకటేష్ యాదవ్ తెలిపారు. దీంతో ఆదివారం రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో మండలంలోని చౌటపల్లి నుంచి గంగమ్మ గుడి వరకు వెంకటేశు పొర్లు దండాలతో గంగమ్మ గుడి వరకు వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా,యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా గెలిస్తే పొర్లు దండాలతో చౌటుపల్లి నుంచి గంగమ్మ గుడి వరకు వస్తానని అమ్మవారికి మొక్కుకోవడం తనకెంతో గర్వంగా ఉందన్నారు.సోడి వెంకటేశు పొర్లు దండాలతో గంగమ్మ చెంతకు రావడం గంగమ్మ తల్లి ఆయనను ఆశీర్వదించాలన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని ప్రజలు తనమీద ఎంతో ప్రేమ, అభిమానంతో నన్ను గెలిపించారని రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యనమల మదన్ మోహన్ ,షఫీ నాయక్, సుధీర్, మండిపల్లి అభిమానులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఏటూరు కాలువలో మహిళ శవం



**దువ్వూరు – సూర్య వాస్తవం:** చాపాడు మండలంలోని విశ్వనాథపురం గ్రామ సమీపంలో ఏటూరు కాలువ నీటిలో అమ్మిరెడ్డి నాగలక్షుమ్మ (40) అనే మహిళ శవం బయటపడిందని చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే దవ్వూరు మండలం మదిరేపల్లె గ్రామానికి చెందిన నాగలక్షుమ్మ అనే మహిళ ఆరోగ్య పరిస్థితి బాగలేదన్నారు. దువ్వూరు సమీపంలో ఆమె కేసి కాలువ నీటిలో ఆమె ప్రమాద అవశాత్తు పడి కొట్టుకోని వచ్చి చాపాడు మండల పరిధిలోని విశ్వనాథ పురం గ్రామ సమీపంలోని ఏటూరు కాలువలో బయటపడిందని ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మైదుకూరు – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రైతు వైయస్సార్ కడప జిల్లా సమితి. అక్టోబర్ 27 – 2024న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మరియు రైతు సంఘం నాయకులు మైదుకూరు పట్టణ పరిధిలోని నేషనల్ హైవే 40 నందు ఉల్లి రైతులను కలవడం జరిగింది. రైతులు ఉల్లిగడ్డలను బాగా ఆరబెట్టి సంచులకు నింపి క్వింటాల్ 1000 రూపాయలకు కొ నే నాధుడు లేక చాలా అద్వాన్న పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, వర్షాలకు పంట దెబ్బతిని సరియైన దిగుబడులు రాలేదని రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో మే నెల చివరిలో, జూన్ నెల చివరిలో రెండు అదనులుగా మైదుకూరు నియోజకవర్గం, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాలలో 5000 ఎకరాలకు పైబడి ఉల్లి పంటను వేయడం జరిగిందని, మే నెల చివరిలో వేసిన పంట మంచి దిగబడి తో పాటు, మంచి ధర 3000 – 3,500 దక్కడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చులు పోను అదనంగా రావడం జరిగిందని దీనితో రైతులు చాలా సంతోషపడ్డారని ఈ సంతోషం చాలా రోజులు నిలవలేదని జూన్ నెల చివరిలో వేసిన ఉల్లి పంట వర్షాలకు దెబ్బతిని సరైన దిగుబడి రాక, దానికి తోడు ఏకకాలంలో క్వింటాల్ 1000 రూపాయలకు ధర పడిపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి విదేశీ ఎక్స్పోర్టు



నిషేధాన్ని వెంటనే ఎత్తి వేయించాలని, ప్రభుత్వం నేరుగా మార్పిడి ద్వారా క్వింటాల్ 2500 రూపాయలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని అలా చేసినప్పుడే రైతులను ఈ ప్రభుత్వం ఆదుకున్నట్లు అవుతుందని ఎకరానికి 80 వేల నుండి ఒక లక్ష రూపాయలు సాగు ఖర్చు అవుతున్నదని ఎకరానికి 20 కింటాల నుండి 30 క్వింటాళ్ల వరకే దిగుబడి రావడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని కావున ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, మంత్రులు వెంటనే స్పందించి ఉల్లి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య, మైదుకూరు రైతు సంఘం నాయకులు ఎన్ సుబ్బారెడ్డి, కొమ్మినేని లక్ష్మయ్య, రైతులు కొట్టే రామ్మోహన్, కుర్ర సుబ్బరాయుడు, భూమిరెడ్డి పెద్దల రెడ్డి గారి వెంకటరమణ, శ్రీనివాసులు, శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జామ పండు..ప్రయోజనాలు మెండు..!

**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** జామ లేదా జామి మిర్టేసి కుటుంబానికి చెందిన పండ్ల చెట్టు. భారతదేశంలో ఒక సాధారణమైన ఇంట్లో పెరిగే చెట్టు. దీనిని తియ్యని పండ్లకోసం పెంచుతారు. జామ పండ్లలో కొన్ని తెల్లగా ఉంటాయి. కొన్ని ఎర్రగా ఉంటాయి. ఒక జామపండు 10 ఆయిల్స్ కి సమానం అందుకే దీనికి పేదవాడి అపిల్ అని పేరువచ్చింది. ఒకప్పుడు సీజన్లో మాత్రమే జామపండ్లు లభించేవి..కానీ ఇప్పుడు 365 రోజులు జామ పండ్లు అందుబాటులో ఉంటున్నాయి. కాబట్టి మానవ శరీరానికి ఎంతో మేలు చేసే జామ పండ్లను కచ్చితంగా తిని తీరాల్సిందేనని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. జామ మొక్కలు మిర్టిల్ కుటుంబానికి చెందిన సిడియం కోవకు చెందిన మొక్కలు. శీతోష్ణస్థితి బట్టి 100 వేర్వేరు రకాలుగా లభ్యమవుతున్నాయి. ఇవి మెక్సికో, మధ్య, దక్షిణ అమెరికాలకు జాతీయ మైనవి.జామపండు, 4 సెం.మీ నుండి 12 సెం.మీ పొడవు ఉండి చూడడానికి ఏపిల్ పండులాగాని, బేరి పండులాగ గాని ఉంటుంది. లోపలి కండ తెలుపు, ఎరుపు లేదా గులాబీవర్ణం కలిగి తియ్యగా ఉండి కమ్మని వాసనతో దృఢమైన పచ్చని పై తొడుగు కలిగి ఉంటుంది. స్ట్రా బెర్రీ జామ (పి. కాటిల్ యానమ్) బ్రెజిల్ దేశంలో పుట్టి, ఎర్రని పళ్లు కలిగి ఉంటుంది. ఈ పళ్లు పై పొర గరకుగా లోపలి గుజ్జు ఎర్రగా, రుచికి స్ట్రాబెర్రీ లాగ ఉంటాయి. ఈ



పండు ఒక విలక్షణమైన సువాసనతో నిమ్మకంటే కొంచెం తక్కువ ఘాటుగా కలిగి ఉంటుంది. జామపండు లోపలి గుజ్జు తియ్యగా లేక పుల్లగా ఉండి తెలుపు నుంచి ముదురు గులాబీ వర్ణం కలిగి ఉంటుంది. లోపలి గింజలు గట్టిగా ఉండి, పండుకూ పండుకు వాటి సంఖ్య మారుతూ ఉంటుంది.

**ఉపయోగాలు:** 1. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది. శక్తివంతమైన యాంటి ఆక్షిడేంట్ గా ఉపయోగపడుతుంది, కణజాలము పొరను రక్షిస్తుంది, కొలెస్టిరాల్ ను తగ్గిస్తుంది, జామ ఏడాది పొడవునా అడపాదడపా లభిస్తున్నాశీతాకాలం లోనే వీటి రుచి బలే గమ్మత్తుగా ఉంటుంది. 2. ప్రపంచంలో అన్ని దేశాలలోను లభిస్తుంది.. ఆసియా దేశాలలో విసృఉతంగా పండుతుంది. కమలా పండులో కంటే ఇదు రెట్లు అధికంగా విటమిను " సి " ఉంటుంది. ఆకుకూరలలో లభించే పీచు కంటే రెండింతలు పీచు జామకాయలో ఉంటుంది. 3. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమయ్యే " కొల్లాజన్ " ఉత్పత్తికి ఇది కీలకము, కొవ్వు మెటబాలిజాన్ని ప్రభావితం జేసే " పెక్టిన్" జామలో లభిస్తుంది . ఇది కొలెస్ట్రాల్ ను తగ్గించి, పేగుల్లో ప్రోటీన్ పరిశుభ్రతను పరిరక్షించడంలో సహకరిస్తుంది. 4. జామలో కొవ్వు, క్యాలరీలు తక్కువగా ఉంటాయి కావున బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి పండు . జామకాయలో పోషకాలు, విటమిన్లు, పీచు పదార్థం వంటి గుణాల వల్ల చక్కెర వ్యాధిగ్రస్తులు సైతం ఆరగించవచ్చు. 5. నీటిలో కరిగే బి. సి. విటమిన్లు, కొవ్వులో కరిగే విటమిన్ ఎ జామకాయలో ముఖ్యంగా లభించే పోషకాలు. ఇక జామపండు పై చర్మంలో విటమిన్ సి అత్యధికంగా ఉంటుంది.

**పోషక విలువలు:** పోషక విలువలు ప్రతి వంద గ్రాములకు.. నీరు: 81.7 గ్రా, కొవ్వు: 0.3 గ్రా, ప్రోటీన్: 0.9 గ్రా, పీచు పదార్థాలు: 5.2 గ్రా, సి.విటమిన్: 212 మి.గ్రా, పాస్పరస్: 28 మి.గ్రా, సోడియం: 5.5 మి.గ్రా, పొటాసియం: 91 మి.గ్రా, కాల్సియం: 10 మి.గ్రా, ఐరన్: 0.27 మి.గ్రా, శక్తి: 51 కిలో కాలరిలు. మరి ఇన్ని ప్రయోజనాలున్న జామ పండును తిని ఆరోగ్యాన్ని, పోషకవిలువలను పెంచుకుందాం.

### సమాజంలో మంచిని పెంచడమే

# తుమ్మెద పదాలు రచన ధ్యేయం

**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** సమాజంలో మంచిని పెంచడమే ధ్యేయంగా తుమ్మెద పదాలు రచన సాగిందని అవధాని నరాల రామారెడ్డి అన్నారు. చైతన్య సాహిత్య కళా వేదిక ఆధ్వర్యంలో కాశీవరపు వెంకటసుబ్బయ్య రచించిన 'తుమ్మెద పదాలు' పుస్తకావిష్కరణ సభ ఆదివారం స్థానిక అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణలోని పుట్టపర్తి నారాయణాచార్యులు ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం లో నిర్వహించారు. అతిథులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. రచయిత తన అల్లుడైన హేమాద్రి సాగర్ కు పుస్తకాన్ని అంకితమిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన నరాల రామారెడ్డి మాట్లాడుతూ కాశీ వరపు వెంకటసుబ్బయ్య కడప జిల్లా మాండలిక భాషలో గ్రామీణ జీవితం ప్రతిబింబించే ఎన్నో కథానికలను రచించిన అభ్యుదయ దృక్పథం కలిగిన రచయితని, ఆయన కలం నుండి వచ్చిన ఈ తుమ్మెద పదాలు సమాజంలో మంచిని పెంచడమే ధ్యేయంగా వ్రాయబడినవని కథలు, కవితలు రెండింటిని కూడా రాయగలిగినటువంటి విలక్షణతను వెంకటసుబ్బయ్య సాధించారని నరాల రామారెడ్డి వివరించారు. ప్రముఖ పద్య కవి ఏ.సి.దస్తగిరి మాట్లాడుతూ వెంకటసుబ్బయ్య భాష అందరికీ అర్థమయ్యే విధంగా తేలికగా ఉందని, భాషలో తెలుగు నుడికారము ఉందని, తెలుగు భాషకు ఆదరణ తగ్గి




భాష మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని భావిస్తున్న తరుణంలో తెలుగులో ఇలాంటి రచనలు రావడం అభినందనీయమని, మనిషి మానసిక వికాసానికి ఈ పుస్తకం ఎంతో తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రముఖ అనువాద రచయిత కొమ్మిశెట్టి మోహన్ మాట్లాడుతూ కాశీవరపు వెంకట సుబ్బయ్య సాహిత్యం పట్ల అమితమైన ప్రేమ కలిగిన వాడు,నిరంతర అధ్యయనశీలి,తన చుట్టూ ఉన్న సమాజాన్ని బాగా అధ్యయనం చేశారు. సమాజంలోని వింత పోకడలు, విపరీత భావాలను, పెరిగిపోతున్న ధన ప్రభావాన్ని, కనుమరుగవుతున్న బంధాలను, చెడుని ఖండిస్తూ మంచిని ఈ పుస్తకంలో ఆవిష్కరించారని అభిప్రాయపడ్డారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబు మాట్లాడుతూ కాశీవరపు వెంకటసుబ్బయ్య సాహిత్యమే శ్వాసగా, ధ్యాసగా, జిజ్ఞాసగా జీవిస్తున్నవారని, ఉదాత్తమైన ఆశయాలతో సమాజ సంస్కరణే ధ్యేయంగా రచనలు చేస్తున్నటువంటి అభ్యుదయ రచయిత, ఈయన తుమ్మెద పదాలు ఉపయుక్తంగా, లలితంగా, అర్థవంతంగా, అందరికీ అర్థమయ్యేలా వ్రాశారని నీతిని, రీతిని బోధించే ఈ పదాల్లో సమాజ హితాకాంక్షత్వం దర్శనమిస్తున్నదని అభిప్రాయపడ్డారు. పుస్తక సమీక్షకులు కొత్తపల్లి శీను మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను, చెడును, స్వార్థాన్ని, తప్పుడు ఆలోచనలను ఖండిస్తూ, మంచిని ప్రబోధిస్తూ, మనిషి మనసులో మంచిని ప్రతిష్ఠించడమే లక్ష్యంగా తుమ్మెద పదాలు ఆయన రచించారని తెలిపారు. ఈ పుస్తకాన్ని రచయిత హేమాద్రి సాగర్ కు అంకితమిచ్చారు. సాహితీవేత్తలు రచయితను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరాల రామారెడ్డి, ఏ.సి.దస్తగిరి, కొమ్మి శెట్టి మోహన్, డి.కె.చదువులబాబు, సి.వి.సురేష్, భూక్యా గోపాల్ నాయక్, పల్లా రామారావు, హేమాద్రి సాగర్, గజ్జల వెంకటేశ్వర రెడ్డి, కొత్త పల్లి శ్రీను, రాజేంద్ర కుమార్ సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీలో సభ్యత్వం జీవితానికి భరోసా

**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** టిడిపి లో సభ్యత్వం జీవితానికి భరోసా కల్పిస్తుందని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య సూచించారు. ఆదివారం ఆయన పట్టణ పరిధిలో పలు వార్డులలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. పార్టీ నందు సభ్యత్వం తీసుకోవడం పట్ల పలు ఉపయోగాలున్నాయని స్థానిక ప్రజలకు తెలిపారు. 100 రూపాయలతో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి 5లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందని, కార్యకర్తల కుటుంబాలకు వారిపిల్లల చదువుకు ఆర్థికసాయం తదితర విషయాలకు పార్టీ అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, నాయకులు ఖలీల్, నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**రాయచోటి – సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం నాయబ్ సాబ్ వీధిలో ఓ వ్యక్తి విక్రయిస్తున్న 1200 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాయబ్ సాబ్ వీధికి చెందిన జమాల్ బాషా అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రాయచోటి డీఎస్పీ కృష్ణ మోహన్ తెలియజేశారు. ఆయనతోపాటు రాయచోటి అర్బన్ సిఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగాపురం బోర్డు ఏర్పాటు




**వీరబల్లి – సూర్య వాస్తవం:** విఆర్డిఎస్ సంస్థ సహకారంతో వీరబల్లి మండలంలోని మట్లి పంచాయతిలోని హరిజనవాడలో ఊరి పేరు గల బోర్డును ఏర్పాటు చేశారు. గతంలో ఆ ఊరు పేరు గల బోర్డు ఇంత వరకు లేదని విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లగా వెంటనే స్పందించి వీరబల్లి ఎస్డికెఆర్ డిగ్రీ కళాశాల కుటుంబసభ్యులుసురేంద్రారెడ్డి మరియు రవిశంకర్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో బోర్డును ఏర్పాటు చేశారు. మాతమ్మ గుడి పూజారి రామకృష్ణ స్వామి మరియు గ్రామస్తులు వారికి శుభాకాంక్షలు తెలిపారుతెలిపారు. అనంతరం దాతల సహకారంతో గుడికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## స్కూటర్ ఢీకొని మహిళ పరిస్థితి విషమం



**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** స్కూటర్ ఢీకొని మహిళ తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితికి చేరుకున్న సంఘటన ఆదివారం మదనపల్లె మండలంలో జరిగింది. గుర్రంకొండ మండలంలోని చింతమాకులపల్లి కు చెందిన రెడ్డప్ప భార్య పి రెడ్డమ్మ (55) మదనపల్లె సమీపంలోని నిమ్మనపల్లి రోడ్డు లో ఉన్న కార్పొరేట్ స్కూల్లో చదువుకుంటున్న మనవడిని దీపావళి పండుగకు తోడుకొని వెళ్లడానికి మరో మనవడు తో కలసి ఆదివారం బైక్ లో వచ్చింది. స్కూల్లో ఉన్న మనవడిని తోడుకుని బైకులో స్వగ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలోని వర్సినికొండ నిమ్మనపల్లి రోడ్డు సర్కిల్ వద్ద ఎదురుగా వస్తున్న స్కూటర్ వారి బైకును ఢీకొనడంతో కిందపడి తీవ్రంగా గాయపడింది. బాధితురాలిని వెంటనే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించి, అక్కడి నుంచి వెంటనే బెంగుళూరు కి తరలించారు. ఘటనపై మదనపల్లె తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బైకు సహా 50 లీటర్ల సారా స్వాధీనం

### - నిందితుడి అరెస్టు



**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** నాటు సారాను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి బైక్, 50 లీటర్ల సారా ను సీజ్ చేసినట్లు మదనపల్లె ఎక్సైజ్ సీఐ భీమలింగ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. మదనపల్లె మండలంలోని బొమ్మన్ చెరువు రోడ్డులో ఆదివారం సిబ్బందితో వాహనాలను సోదా చేస్తుండగా నారమాకుల తండాకు చెందిన బాణావత్ జగదీష్ నాయక్ తన స్కూటీలో 50 లీటర్ల నాటు సారా తీసుకొని మదనపల్లెకు వస్తూ సిబ్బందికి పట్టుబడినట్లు తెలిపారు. అతని వద్ద సారా, బైకును సీజ్ చేసి నిందితుడిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారణ అనంతరం కేసు నమోదు చేసి, అరెస్టు చేశామని సీఐ తెలిపారు. ఈ దాడిలో ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# క్రీడలతో మానసికోల్లాసం

**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**









**అన్నమయ్య – సూర్య వాస్తవం:** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని ఆరోగ్యంగా జీవించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేతాజీ స్కూల్, రాయచోటి నందు 68 వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా, అండర్ 17 బాల, బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి పట్టణంలో అండర్-17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం ఎంత సంతోషంగా ఉందన్నారు. ఈనెల 27, 28, 29 మూడు రోజులు పాటు జరిగే కబడ్డీ పోటీలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని విద్యార్థులు క్రీడలలో పాల్గొని రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని ఈ పోటీలలో ఓడినవారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. క్రీడలలో మంచి నైపుణ్యం సంపాదించి నట్లయితే ఆ క్రీడాకారుడు వారి ప్రాంతాలలోనే కాకుండ ఎక్కడికి వెళ్ళినా ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం విద్య ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాయచోటి పట్టణం జిల్లా కేంద్రానికి అనువుగా ఉన్నందున ఈ ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని రాయచోటి పట్టణం ఎప్పటికీ జిల్లా కేంద్రంగానే స్థిర స్థాయిగా ఉంటుందన్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో రాయచోటి పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో జాతీయస్థాయి క్రీడా పోటీలు నిర్వహించి రాష్ట్రాన్ని క్రీడా అబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో కొంతమంది దొంగ సర్టిఫికెట్లు తెచ్చుకొని వ్యాయామ ఉద్యోగాలు పొందేవారని ఈ ప్రభుత్వంలో అలాంటి దొంగ సర్టిఫికెట్లు పొందేందుకు వీలు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాలలో రాయచోటి పట్టణంలో అన్ని కార్యక్రమాలకు వేదికగా ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావడం జరుగుతుందన్నారు. మూడు రోజులపాటు జరిగే కబడి పోటీలలో 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. సభా కార్యక్రమానికి ముందుగా ప్రార్థనాగీతం, జాతీయ పతాక ఆవిష్కరణలతో కార్యక్రమాలకు శ్రీకారం చుటారు. కార్యక్రమానికి హాజరయిన అతిథులు క్రీడా జ్యోతి వెలిగించి క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం 13 జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారుల గౌరవ వందనం మంత్రి స్వీకరించి, తదనంతరం కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

# పులివెందులలో ఆర్ఎస్ఎస్ ర్యాలీ విజయవంతం



**పులివెందుల – సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల పట్టణంలో ఆదివారం సాయంత్రం ఆర్ఎస్ఎస్ ర్యాలీ విజయవంతం అయింది ఆర్ఎస్ఎస్ సంఘం ఏర్పాటు చేసి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాలకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఈ మహా ర్యాలీని నిర్వహించారు ప్రతి సంవత్సరం విజయదశమి రోజున లేక తర్వాత రోజుల్లో ఈ ర్యాలీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది అందులో భాగంగా పులివెందులలో నూతనంగా ఏర్పాటు అయిన ఆర్ఎస్ఎస్ కమిటీ మరియు హిందూ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణంలోని రవితేజ స్కూల్ సమీప నుంచి ప్రధాన వీధుల గుండా పోలంగల సర్కిల్ పార్నపల్లి రోడ్డు మీదుగా నలంద హై స్కూల్ వద్దకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు ప్రసంగించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మరియు ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మరియు పులివెందుల మండలం అధ్యక్షులు పలువురు వక్తలు మాట్లాడుతూ అఖండ భారతదేశాన్ని మనం కోల్పోయామని మనలోని ఐక్యత లేకనే మన దేశాన్ని మనం కోల్పోవడం వచ్చిందని పేర్కొన్నారు మనం ఏ మతానికి ఏ కులానికి వ్యతిరేకం కాదని మనం అంతా హిందువులని మన అఖండ భారతదేశం ఒక హిందూ.

# 100 రోజులు.. 310 అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**హైదరాబాద్ – సూర్య వాస్తవం:** హైడ్రా.. హండ్రెడ్ డేస్.. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ ..హైడ్రా, ఏర్పడి వంద రోజులు. విపత్తుల నివారణ, ఆస్తులు పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం గత జూలై 29న హైడ్రాను ఏర్పాటు చేస్తూ జీవో 99ను విడుదల చేసింది. హైడ్రా కమిషనర్గా ఐపీఎస్ రంగనాథ్ను నియమించింది. రేవంత్ సర్కార్ సంకల్పం మేరకు మహానగరంలో చెరువులు, కుంటల్లో భూఆక్రమణాల తొలగింపుపై హైడ్రా ఉక్కుపాదం మోపింది. వంద రోజుల్లో 310 అక్రమ నిర్మాణాల కూల్చివేసింది. కబ్జాకు గురైన 144 ఎకరాల చెరువులు కుంటల భూముల్ని పరిరక్షించింది. రెండో వైపు చూస్తే ఎన్నెన్నో విమర్శలు. వివాదాలను ఫేస్ చేసింది హైడ్రా. వస్తూ వస్తూనే మాదాపూర్ తమ్మిడి కుంట చెరువులో ఎన్ కన్వేషన్ కూల్చివేతతో హైడ్రా సంచలనం రేపింది. పేద,పెద్దా అనే తేడాలేకుండా చెరువులు, నాలాలు, కుంటాల్లోవెలిసిన అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తూ.. అక్రమార్కుల గుండెల్లో వణుకు రేపింది. హైడ్రా దూకుడు దేశవ్యాప్తంగా చర్చగా మారింది. జిల్లాల్లోనూ హైడ్రా తరహా వ్యవస్థను పెట్టాలనే డిమాండ్లు ఊపందుకున్నాయి. మరోవైపు వివాదాలు, విమర్శలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి.రాజకీయ విమర్శలు ఎలా వున్నా ఆక్రమణల తొలగింపే లక్ష్యంగా హైడ్రా దూకుడు ప్రదర్శించింది. అధికార పార్టీకి చెందిన పళ్లంరాజు అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టంది. సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి ఇల్లు దుర్గంచెరువు బఫర్జోన్లో వున్నట్టు గుర్తించి నోటీసులు ఇవ్వడం సహా మార్కింగ్ చేసింది. ఖైరతాబాద్లో పార్క్ స్థలాన్ని ఆక్రమించిన షెడ్లను తొలగించి కాంపౌండ్ వాల్ నిర్మించింది. ఆ కాంపౌండ్ వాల్ను కూల్చిన వేసిన ఘటనలో ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురిపై కేసులు పెట్టింది హైడ్రా. అటు శివరాంపల్లిలోని కూల్చివేతలను అడ్డుకునేందుకు యత్నించిన ఎంఐఎం ఎమ్మెల్యే ముబిన్తోపాటు ఇద్దరు కార్పొరేటర్లపై కేసులు ఫైలయ్యాయి. పాతబస్తీలో ఓవైసీ బ్రదర్స్ అక్రమ నిర్మాణాలను హైడ్రా గుర్తించటం అప్పట్లో ఓ సంచలనంగా మారింది. కానీ ఇప్పటి వరకు ఓవైసీ బ్రదర్స్ కు చెందిన అక్రమ నిర్మాణం ఒక్క ఇటుక కూడా కదలకపోవటం హైడ్రా పనితీరు ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తాయి. కూకట్ పల్లి సున్నం చెరువు భూముల్లో వెలిసిన గుడిసెల్ని తొలగించింది. ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేశారనే ఆందోళనలు భగ్గుమన్నాయి. హైడ్రాను రద్దు చేయాలనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సంగారెడ్డి జిల్లాలో భవనాల కూల్చివేతపై విచారణ చేపట్టిన హైకోర్టు హైడ్రా దూకుడును ప్రశ్నించింది. తాము కూల్చలేదని కేవలం పరికరాలు సమకూర్చామన్న హైడ్రా సమాధానంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చార్మినార్ తహశీల్దార్ అడిగాడని కోర్టు భవనాలను కూల్చడానికి పరికరాలు సమకూరాస్తారా? అని ఘాటుగా ప్రశ్నించింది.మరోవైపు మూసీ మిషన్ హైడ్రాపై విమర్శలకు,వివాదాలకు మరింత ఆజ్యం పోసింది. మూసీ పరివాహాక ప్రాంతంలో మార్కింగ్కు హైడ్రాకు సంబంధం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో హైడ్రా దూకుడుకు కాస్త బ్రేక్ పడింది. అనుమతులు వున్న నిర్మాణాలను కూల్చమన్న హైడ్రా? దురాక్రమణలను మాత్రం వదలమని స్పష్టం చేసింది ఇప్పుడు చెరువుల పునరుజ్జీవం పై దృష్టిసారించింది హైడ్రా .. వ్యర్థాల తొలగింపును ముమ్మరం చేస్తోంది.హైడ్రా చర్యలను సవాలు చేస్తూ దాఖలైన వేర్వేరు పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు ..హైడ్రాను ఏర్పాటు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని ఇటీవల స్పష్టం చేసింది. ఐతే వంద రోజుల వేళ హైడ్రాపైకి మరో యార్కర్ దూసుకు వచ్చింది. హైడ్రా ఆర్డినెన్స్ చట్ట విరుద్ధమని తెలంగాణ హైకోర్టులో మరో పిల్ దాఖలైంది. హైడ్రాకు విస్తృత అధికారులు ఇవ్వడం చట్టవిరుద్ధమని మాజీ కార్పొరేటర్ మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వేసిన పిల్పై కోర్టు విచారణ చేపట్టింది. 3 వారాల్లో కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణ సీఎస్ సహా ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది హైకోర్టు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )